## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:355 | గురువారం జులై 30, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అమెరికాలో రష్యాపై ఆంక్షల బిల్లు..

### భారత్‌పై 100 శాతం టారిఫ్‌ల ఎఫెక్ట్..?



- అమెరికాలో రష్యాపై ఆంక్షల బిల్లు ముందుకు.
- సెనెట్‌లో 86-12 ఓట్లతో ఆమోదం.
- భారత్‌పై 100% టారిఫ్ అవకాశం.
- రష్యా చమురు దిగుమతులే ప్రధాన కారణం.
- చైనా వంటి దేశాలపైనా ప్రభావం.
- ట్రంప్‌కు టారిఫ్‌లు విధించే అధికారం.
- రష్యా ఇంధన ఆదాయమే అమెరికా లక్ష్యం.
- ప్రస్తుతం వాణిజ్య ఒప్పందాల్లో మార్పులేదు.

ఇంధన ఎగుమతులతో రష్యా ఆర్జిస్తోన్న ఆదాయాన్ని కట్టడిచేసేలా అమెరికా మరిన్ని ఆంక్షలకు సిద్ధమైంది . ఆ ఆంక్షల బిల్లును పరిశీలించేందుకు సెనెట్ సభ్యులు అంగీకరించారు. అది చట్టరూపం దాల్చితే రష్యా చమురును దిగుమతి చేసుకుంటున్న భారత్ వంటి దేశాలపై టారిఫ్‌ల ఎఫెక్ట్ పడనుంది.
ఈ ఆంక్షల బిల్లు ఆమోదానికి సెనెట్‌లో ప్రక్రియ ప్రారంభమైంది. దానిని పరిశీలించేందుకు 86-12 తేడాతో సభ్యులు అంగీకరించారు. సెనెట్‌తో పాటు ప్రతినిధుల సభలోనూ దీనికి ఆమోదం లభించాల్సి ఉంది. ఈ దశలు దాటిన తర్వాత అది చట్టరూపం దాల్చుతుంది. అదే జరిగితే.. భారత్, చైనా వంటి దేశాలు 100 శాతం టారిఫ్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. రష్యా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తోన్న దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఈ టారిఫ్‌లను విధించే వెసులుబాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు లభించనుంది. పేజి 2లో ▶




- నీత్ లీక్ దెబ్బకు విద్యా వ్యవస్థపై ప్రశ్నలు
- శిక్షలకే పరిమితమైన బిల్లు సంస్కరణలేమీ?
- ఎన్‌టీఏపై అనేక అనుమానాలు స్వతంత్రతపై సమీక్ష అవసరం
- విద్యా కేంద్రీకరణకు బ్రేక్ వేయాలి రాష్ట్రాల హక్కులు కాపాడాలి
- బలమైన ప్రజా ఉద్యమమే సమస్యకు శాశ్వత పరిష్కారం

పిల్లికి చెలగాటం...ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా మన పరీక్షల విధానం మారింది. ఇటీవల నీట్ ప్రవేశ పరీక్షల లీక్‌తో మన పరీక్షల విధానం ఎంత డొల్లగా ఉందో తేలిపోయింది. డబ్బులకు కక్కుర్తి పడే లెక్చరర్లు ఉండడం దౌర్భాగ్యం. విద్యార్థులు ఏమైతేనేమి మనకు కాసులు రాలుతున్నాయని పేపర్లను లీక్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలి నీట్ పేపర్ లీక్‌తో కాక్రోచ్ పార్టీ ఉద్యమించడం, అంతే స్పీడ్‌గా ఇప్పుడు పార్లమెంటులో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ సాగుతోంది. ఈ చర్చలో గమనించిన విషయమేమిటంటే విపక్షాలకు కూడా పకడ్బందీ విధానం ఎలా అమలు చేయాలన్న దానిపై అవగాహన లేదని తేలిపోయింది. చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, గగోయ్, అఖిలేశ్ యాదవ్‌లు విమర్శలు చేశారే తప్ప పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అసవరమైన సూచనలు చేయలేక పోయారు. కాక్రచ్ ఉద్యమాన్ని ముందుకేసుకుని ప్రభుత్వాన్ని తూర్పారాబట్టడం మాత్రమే చేస్తున్నారు. పరీక్షలను ఎలా పకడ్బందీగా ఎలా నిర్వహించాలో నిర్మాణాత్మక సూచనలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఎంతసేపు శిక్షలపైనే దృష్టి పెట్టింది తప్ప, పరీక్షలను పక్కాగా నిర్వహించడం ఎలా అన్నదానిపై దృష్టి సారించడం లేదు. నిజంగానే ఆదరాబాదరాగా తెచ్చిన ఈ బిల్లులో కఠిన శిక్షలతో పాటు, పరీక్షలను సంస్కరించే విధంగా నిబంధనలు పొందుపర్చాలి. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే మంత్రి రాజీనామాతోనే భ్రష్టుపట్టిన మన దేశ విద్యా వ్యవస్థ మారిపోదు. పరీక్ష పేపర్ లీకేజీలు, అవకతవకలు, అవినీతి వంటి సమస్యలు తొలగిపోవాటంలే పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ఎందుకంటే పేపర్ లీకేజీలకు మూలం డబ్బుల మాయగా ఉంది. ఈజీగా డబ్బు సంపాదించే క్రమంలో ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు.

పేజి 2లో ▶

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

### కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం



ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ÷ూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.

- బీఎల్ఏలు ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయాలి: భట్టి.
- 36 వేల మంది బీఎల్ఏలను కాంగ్రెస్ నియమించింది.
- ఓటరు హక్కు పరిరక్షణే ప్రధాన లక్ష్యం.
- సవరణ ప్రక్రియ 50--60% పూర్తయింది.
- 2--3 రోజుల్లో 100% పూర్తి చేస్తామని వెల్లడి.
- ప్రభుత్వ--పార్టీ సమన్వయంపై సమీక్ష.
- స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ.
- ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

### 48 మంది ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి



2లో

ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనం
ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ముందుంటాం
దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి




## ఉత్తరాంధ్ర ప్రగతికి భోగాపురం గేట్‌వే

- అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం మార్క్
- ఉత్తరాంధ్ర ఐటీ, టూరిజం హబ్
- భోగాపురం విమానాశ్రయం బహుళ ప్రయోజనకారి
- విశాఖ అభివృద్ధితోనే రాష్ట్ర పురోగతి
- విపక్షాల విమర్శలు అవాస్తవం

2లో

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

- ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం
- హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్



2లో

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు: మంత్రి ఉత్తమ్



దిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారు.. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. పేజి 2లో ▶

## సెప్టెంబర్, అక్టోబర్‌లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు: మంత్రి నారా లోకేశ్



- సెప్టెంబర్, అక్టోబర్‌లో ఉద్యోగాల నోటిఫికేషన్లు.
- జాబ్ క్యాలెండర్-2026పై లోకేశ్ సమీక్ష.
- మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.
- సెప్టెంబర్ 15న 3,168 పోస్టుల నోటిఫికేషన్.
- అక్టోబర్ 15న 5,369 పోస్టుల నోటిఫికేషన్.
- గ్రూప్-1 పోస్టులు పెంచాలని ఆదేశం.
- నిరుద్యోగులకు ఇబ్బంది లేకుండా భర్తీ ప్రక్రియ.
- సాంకేతిక కారణాలతో తేదీల మార్పు.

అమరావతి: రాష్ట్రంలో నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల పకడ్బందీగా ఉండాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ (ఛ్రుతీఝ వాశీనివంష్ట్ర) అన్నారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో జాబ్ క్యాలెండర్-2026పై మంత్రుల బృందం, అధికారులతో నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఏపీలో జాబ్ క్యాలెండర్-2026 ప్రకారం నాలుగు దశల్లో మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రెండో దశ కింద వివిధ శాఖల్లోని 3,168 పోస్టుల భర్తీకి సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు, సాంకేతిక కారణాల వల్లే ఆగస్ట్ నుంచి సెప్టెంబర్ 15కు రెండో దశ నోటిఫికేషన్ తేదీ మారిందని వివరించారు. మూడు, నాలుగు దశల్లోని 5,369 ఉద్యోగాల భర్తీకి అక్టోబర్ 15న నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రూప్-1లో గతంలో సూచించిన పోస్టుల కంటే మరికొన్ని ఉద్యోగాలను పెంచాలని అధికారులను లోకేశ్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, పి.నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, సీఎస్ జి.సాయి ప్రసాద్ పాల్గొన్నారు

## తెలంగాణలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ..

### 7,437 పోస్టులకు నోటిఫికేషన్లు




2లో



## బెంబేలెత్తిస్తోన్న పెద్దపులి..

### మరో దూడపై దాడి

గోపాలపురం: తూర్పుగోదావరి జిల్లాలో పెద్దపులి బెంబేలెత్తిస్తోంది. తాజాగా గోపాలపురం మండలం గుడ్డిగూడెంలో మరో దూడపై దాడిచేసింది. మంగళవారం రాత్రి కరిచర్లగూడెం కొబ్బరి తోట నుంచి తప్పించుకుంది. ప్రస్తుతం కొవ్వూరుపాడు, బుచ్చియ్యపాలెం కరగపాడు అటవీ ప్రాంతంలో తిష్ట వేసింది. పెద్దపులిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సంపాదకీయం

## బిజేపీలో ఎంత కలవరాన్ని సృష్టించిందో!

'నేటి యువతరం తప్పుదారి పట్టలేదు. దిశానిర్దేశం లేకుండా వారు వ్యవహరించడంలేదు. వారితో చర్చించాలి కానీ వారిని నియంత్రించకూడదు. నిబంధనల్ని కాదు, కారణాల్ని వారు అడుగుతారు. వివరణలు కోరతారు. జిజ్ఞాస వారి లక్షణం. తిరుగుబాటు వారి స్వభావం'.. ఈ మాటలన్నది ఏ కమ్యూనిస్టు నాయకుడో కాదు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్. జూలై 24న అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన విశ్వ మాంగల్య సభలో ఆయన ఆ మాటలు అంటున్న సమయంలో.. అక్కడికి ఒక కిలోమీటర్ దూరంలో, జంతర్ మంతర్ వద్ద దెబ్బతిన్న యువ సమూహం ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తోంది. సరిగ్గా 24 గంటల అనంతరం కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. 'ఆలస్యమైనా చివరకు మంచి పనిచేశారు..' అని 92 ఏళ్ల మురళీమనోహర్ జోషీ వ్యాఖ్యానించారు. భాగవత్ ప్రకటన చేయడానికి ఒక రోజు ముందే, విద్యార్థులపై లాఠీచార్జి దారుణమని ఆ కురు వృద్ధుడు వ్యాఖ్యానించారు. పరీక్షా వ్యవస్థపై విద్యార్థుల ఆందోళన న్యాయసమ్మతమేనని కూడా జోషీ సమర్థించారు

ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే యువత నుంచి వచ్చిన ఒత్తిడి మాత్రమే కాదు, బీజేపీ, సంఘ్‌లో అంతర్గత శక్తుల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైనట్లు తెలుస్తోంది. జంతర్ మంతర్ వద్ద జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసన ప్రదర్శన తీవ్రత ఆలస్యంగానైనా బీజేపీలో ఎంత అంతర్గత కలవరాన్ని సృష్టించిందో కూడా అర్థమవుతోంది. తన ఆమరణ నిరాహార దీక్ష ద్వారా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకు బలం చేకూర్చిన లద్దాఖ్ విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఒకప్పుడు మోదీ సమర్థకుడు. ఆర్టికల్ 370 రద్దు చేసి, లద్దాఖ్‌ను జమ్మూ--కశ్మీర్ నుంచి వేరు చేసినప్పుడు ఆయన హర్షాతిరేకంతో ఉప్పొంగిపోయారు. లద్దాఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేరుస్తామని బీజేపీ హామీ ఇచ్చినప్పుడు ఆయన బీజేపీకి అనుకూలంగా ఎన్నికల్లో ప్రచారం చేశారు. రాహుల్‌గాంధీ భారత జోడో యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన ఆహ్వానాన్ని కూడా వాంగ్‌చుక్ తిరస్కరించారు. అలాంటి వ్యక్తిని బీజేపీ వ్యతిరేకంగా మార్చుకుంది. ఆయనే కాదు, జంతర్ మంతర్‌కు వచ్చిన యువతీ యువకుల్లో ఒకప్పుడు మోదీని, బీజేపీని అభిమానించి తర్వాత వ్యతిరేకంగా మారిన వారెందరో ఉన్నారు. 'నేను కూడా నా తల్లిదండ్రులతో కలిసి మోదీకి ఓటు వేశాను. ఢిల్లీలో జంతర్ మంతర్ ప్రదర్శనకు వస్తుంటే వారు ఏ మాత్రం అభ్యంతరం చెప్పలేదు' అని ఒక యువతి చెప్పింది. అనేకమంది కేంద్ర మంత్రులు, ఎంపీల ఇళ్లలో కూడా వారి పిల్లలు సీజేపీ ప్రదర్శనకు సంఘీభావం ప్రకటించారని బీజేపీ నేతలే అంటున్నారు. జంతర్ మంతర్ ప్రదర్శనలో పంజాబ్, ముంబై, హరియాణా, తెలంగాణతో పాటు అనేక రాష్ట్రాల నుంచి ఇంజనీర్లు, ఫ్యాషన్ డిజైనర్లు, ఎంబీఏ, లా విద్యార్థులు, రైతు కుటుంబాల పిల్లలు అనేకమంది కనపడ్డారు. లూజ్ జీన్స్, టీషర్టులు, రకరకాల వస్త్రధారణ, నెత్తికి చుట్టుకున్న బ్యాండ్లతో ఉన్న వీరిని ఏ రాజకీయ పార్టీతోనూ అంటగట్టలేము.

ఈ విద్యార్థులే ఇవాళ పార్లమెంటు అజెండాను నిర్ణయిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమయిన తర్వాత ఏడు రోజులకు మొదటిసారి మంగళవారం మధ్యాహ్నం నుంచి లోక్‌సభ సజావుగా సాగింది. అందుకు కారకులు విద్యార్థులే. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికే కాదు, పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ప్రభుత్వం ఆగమేఘాలపై బిల్లు తేవడానికి, ప్రధానమంత్రి రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ బిల్లు గురించి ప్రకటించడానికి, ప్రతిపక్షాలు కూడా చివరకు చర్చకు సిద్ధపడడానికి వారే కారకులు. స్మృతి ఇరానీ నుంచి ధర్మేంద్ర ప్రధాన్ వరకు మోదీ హయాంలో నలుగురు విద్యామంత్రులు మారారు. ప్రతి విద్యామంత్రి హయాంలో ఏదో ఒక వివాదం ఉంటూనే వచ్చింది. కానీ విద్యార్థుల ఒత్తిడి మేరకు రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఒక్క ధర్మేంద్ర ప్రధాన్‌కే ఏర్పడింది. రాజీనామా చేసిన తర్వాత పార్లమెంటు ఆవరణలో ధర్మేంద్ర అడుగుపెడితే బీజేపీ ఎంపీలు ఆయనకు జిందాబాద్ అంటూ ఘనస్వాగతం పలికారు. కిరీటం తొడిగారు. దేనికి? ఎవరి ఆదేశాలతో ఎందుకు సన్మానం చేశారు? కింద పడ్డా తమదే పై చేయి అని చెప్పుకునేందుకే ఆ పని చేసినట్లు స్పష్టమవుతోంది. దానివల్ల నష్టం ఎవరికి? వారికే కాదూ!

నెల రోజులకు పైగా శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తూ పరీక్షా పత్రాల లీక్‌కు విద్యామంత్రి నైతిక బాధ్యత వహించాలని కోరిన యువతీ యువకులతో దేశవ్యాప్తంగా ఎంతోమంది కనెక్టయ్యారు. పార్లమెంటుకు ఊరేగింపుగా వెళ్లి లాఠీచార్జిలకు తలలు పగిలి, పెల్లెట్ల ముక్కలు ఆ యువజనుల శరీరాల్లోకి చొచ్చుకుపోయినప్పుడు అనేకమంది తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సీజేపీలో ఉన్నవారే సంఘ వ్యతిరేక శక్తులైతే, వారి ప్రతినిధులతో కేంద్రమంత్రులు మూడు దఫాలు ఎందుకు చర్చలు జరిపారు? విద్యావ్యవస్థలో సంస్కరణలపై వారితో కూడా చర్చిస్తామని ఎందుకు వాగ్దానం చేశారు?

నిజానికి ప్రతి ఉద్యమంలోనూ ఎంతో కొంత హింసాకాండ, విధ్వంసం జరుగుతూనే ఉన్నది. జయప్రకాశ్ నారాయణ్ నిర్వహించిన సంపూర్ణ క్రాంతి ఉద్యమంలో కూడా డైనమైట్లతో రైల్వే వంతెనలు పేల్చివేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపణలు వచ్చాయి. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమ సమయంలో కూడా హింసాకాండ చెలరేగింది. చాలాసార్లు పోలీసుల దమనకాండ జరిగిన తర్వాత దాన్ని సమర్థించుకునేందుకు ఈ సంఘ వ్యతిరేకుల కోణం ముందుకు వస్తుంది. అంతమాత్రాన మొత్తం ఉద్యమానికి విశ్వసనీయత లేకుండాపోదు. ప్రతి నిరసనను నేరంగా చిత్రించడం కొంతకాలం వరకు చెల్లుతుందేమో కానీ అన్ని సమయాల్లోనూ చెల్లదు. నిరసన తెలిపేవారి ఆగ్రహాన్ని గౌరవించడం అధికార వ్యవస్థలో ఉన్నవారు నేర్చుకోవాలి. లేకపోతే పాలనా వ్యవస్థలపై శాశ్వత వ్యతిరేకత ఏర్పడుతుంది. మోహన్ భాగవత్ ఆలస్యంగానైనా చేసిన వ్యాఖ్యల్లో ఈ వివేచన కనపడుతోంది.

అసలు కాంగ్రెస్ సరిగా వ్యవహరించి ఉంటే విద్యార్థులు రోడ్డుకెక్కాల్సిన అవసరం వచ్చేది కాదు. జూన్ 6న సీజేపీ ఏర్పడడంపై వచ్చిన ప్రతిస్పందన చూసిన తర్వాతగానీ కాంగ్రెస్ బలంగా గళం విప్పలేదు. మే మొదటి వారంలో పేపర్ లీక్ జరిగి, మే 12న పరీక్ష రద్దయిన తర్వాత కాంగ్రెస్ తీవ్రంగా ప్రతిస్పందించి ప్రభుత్వాన్ని జవాబుదారీ చేసేందుకు చేయాల్సినన్ని ప్రయత్నాలు చేయలేదు. జూన్ 17న రాజస్థాన్‌లోని కోటాలో 'ఛాత్రోంకి గుంజ్' పేరిట విద్యార్థుల ర్యాలీని నిర్వహించిన రాహుల్‌గాంధీ ఆ తర్వాత 23 రోజుల పాటు అదృశ్యమై జర్మనీలో కాలక్షేపం చేశారు. సీజేపీ వ్యవస్థాపకుడు ఢిల్లీలో ప్రవేశించి తమ ఆందోళన తీవ్రతరం చేసిన తర్వాత, పార్లమెంటు సమావేశాలు మరో మూడు రోజుల్లో జరుగుతాయనగా రాహుల్‌లో మళ్లీ చలనం వచ్చింది. రాజకీయాల్లో నిరంతరత్వం, నిత్య క్రియాశీలత్వం లేకపోతే పరిస్థితి మరొకరి చేతుల్లోకి వెళుతుందన్న విషయం రుజువైంది. మునుపటిలాగా నాటకీయంగా ధర్నాలు చేయడం, అరెస్టు కావడం వల్ల ప్రజల సానుభూతి లభించదని కాంగ్రెస్ గ్రహించాలి. 2014 నుంచీ పార్లమెంట్‌ను కాంగ్రెస్ స్తంభింపజేయడం, నిరసన ప్రదర్శనలు నిర్వహించడం వంటివి చేస్తూనే ఉన్నది. ఎన్నికల రాజకీయాల్లో కానీ, ప్రభుత్వ వైఖరిలో కానీ ఏ మార్పు వచ్చింది? కేవలం నెలరోజుల నిరసనతో కాక్రోచ్ పార్టీ ప్రభుత్వాన్ని దిగివచ్చేలా చేయగలిగింది. అటువంటి నైతిక స్థైర్యం కాంగ్రెస్, ప్రతిపక్షాలకు ఎందుకు లేకుండా పోయింది?

పార్లమెంటులో బిల్లులు ప్రవేశపెట్టినంత మాత్రాన విద్యావ్యవస్థలో మార్పులు వస్తాయని చెప్పడానికి వీలు లేదు. కొత్త ఐఐటీలు, మెడికల్ కాలేజీలు తెరిచినంత మాత్రాన ఉన్నత విద్యారంగంలో నాణ్యత మెరుగుపరచలేము. ఇవాళ్టికీ ప్రపంచంలోని అత్యుత్తమ వంద యూనివర్సిటీల్లో ఏ ఒక్క భారతీయ విశ్వవిద్యాలయానికీ స్థానం లేదు. ప్రతి ఏటా కేంద్ర బడ్జెట్ పరిమాణం విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, గత 12 సంవత్సరాల్లో కేంద్ర బడ్జెట్‌లో విద్యకు లభిస్తున్న వాటా గణనీయంగా తగ్గింది. 2013--14లో మొత్తం కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 4.65 శాతం కేటాయించగా, 2025--26 నాటికి ఆ వాటా 2.5 శాతానికి పడిపోయింది. విద్యకే కాదు, పరిశోధనకు కూడా దేశంలో ప్రాధాన్యం తగ్గిపోతోంది. కాంగ్రెస్ హయాంలో విద్యా ప్రమాణాలపై, విద్యా సంస్థల్లో సౌకర్యాలపై, ఉన్నత విద్యకూ, ఉపాధికీ సంబంధం లేకపోవడంపై మురళీమనోహర్ జోషి, అరుణ్ జైట్లీ,

## ఉత్తరాంధ్ర ప్రగతికి భోగాపురం గేట్‌వే

మొదటిపేజీ తరువాయి

**విశాఖపట్నం, జూలై 29:**
కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఒకప్పుడు వలసలకు నిలయంగా ఉన్న ఉత్తరాంధ్ర, నేడు కార్పొరేట్ సంస్థల్లో యువతకు ఉద్యోగాలు ఇచ్చే కేంద్రంగా మారిందన్నారు. విశాఖను ఐటీ, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు వేగవంతం చేశామని వివరించారు.

**విమానాశ్రయం ప్రాముఖ్యత**
ఆగష్టు 1న అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు ప్రారంభం కానుందని తెలిపారు. ఈ విమానాశ్రయం ద్వారా ఎగుమతులు పెరిగి పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. 25 వేల మెట్రిక్ టన్నుల కార్గో సదుపాయం వ్యాపార రంగానికి ఎంతో తోడ్పడుతుందని వివరించారు. ఉత్తరాంధ్రలో ఏవియేషన్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ రాబోతున్నాయని చెప్పారు.

**పెట్టుబడుల ప్రవాహం**
అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నాయకత్వంలో పారిశ్రామిక విధానాలు ఆకర్షణీయంగా ఉండటంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రూ. 2,388 కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు.

**రాజకీయ విమర్శల తిప్పికొట్టుడు**
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై విపక్షాలు అనవసర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని సూచించారు. వైకాపా నాయకులు చేస్తున్న విమర్శల్లో నిజం లేదని, బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

## ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీకి తైవాన్ ఆసక్తి



మొదటిపేజీ తరువాయి

**నైపుణ్యాభివృద్ధి, భాషా శిక్షణ**
ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మించడంతో పాటు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిప్‌లు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలను ప్రోత్సహించాలని నిర్ణయించారు.

**కీలక మైలురాయిగా సమావేశం**
తైవాన్ పారిశ్రామిక దిగ్గజాలు, ఏపీ ప్రభుత్వం మధ్య జరిగిన ఈ ప్రతినిధుల సమావేశం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలక మైలురాయిగా నిలవనుంది. పరస్పర సహకారంతో పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి కల్పన వేగవంతం కానుంది.

## తెలంగాణలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక (స్లర్జూతీఎ) మండలి వెల్లడించింది. ఈ మేరకు నాలుగు నోటిఫికేషన్లను విడుదల చేసింది. సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, జైళ్లు, ఫైర్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ (సివిల్) 3,697, కానిస్టేబుల్ (ఏఆర్) 1,052 పోస్టులు భర్తీ చేయనున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్సై 44, కానిస్టేబుల్ 1,380 పోస్టులున్నాయి. ఫైర్ విభాగంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, ఫైర్ ఫైటర్ 751 పోస్టులు భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 223 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ స్లర్జూతీఎను సందర్శించాలని సూచించింది.

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్,జూలై29 హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## పరీక్షల బిల్లుతో సమస్య సమిసిపోయేనా?

మొదటిపేజీ తరువాయి

మెడికల్ కాలేజీల ప్రవేశానికి లక్షల మంది రాసే పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చట్టబద్ధతను సమీక్షించాలి. వాస్తవానికి ఎన్టీఏ అనేది ఒక అకడమిక్ బాడీ కూడా కాదని ఎంతమందికి తెలుసు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన సంస్థ అంతకన్నా కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వ నియామక సంస్థ మాత్రమే అని ఇక్కడ గుర్తించాలి. దానికంటూ స్వతంత్రత, స్వయంప్రతిపత్తి ఏమీ లేవు. అలాంటి సంస్థకు దేశంలోని నీట్‌తో సహా అనేక ప్రవేశ పరీక్షలను, పోటీ పరీక్షలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ కారణంగా దేశ విద్యారంగాన్నంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి తెచ్చుకునే అధికారాల కేంద్రీకరణ విధానం. అందువల్లనే పరీక్షలలో అక్రమాలు, అవకతవకలు, అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయి. నీట్ కోచింగ్ సెంటర్స్‌ను నిర్వహిస్తున్న వారే నీట్ పేపర్ సెట్టర్స్‌గా అవతారమెత్తారంటే ఎన్టీఏ కేంద్రంగా కోచింగ్ మాఫియా ఏ స్థాయిలో బలంగా వేళ్లూనుకుందో చెప్పవచ్చు. ఈ విధమైన వేల కోట్ల రూపాయల అవినీతి వ్యాపారం సాగుతుఓంది. అధికారుల అండదండలు లేకుండా ఇది జరు9గుతందని అనుకోవడానికి లేదు. అందువల్ల ఈ ఎన్‌టిఎ స్థానంలో ప్రస్తుతం బిల్లు ఏ ర కంగా ఉంటుందో తెలియదు. పార్లమెంటులో చర్చ సాగుతున్నా సీరియస్‌నెస్ కానరావడం లేదు. బిల్లులో కేంద్రాన్ని విమర్శించడం తప్ప నిర్మాణాత్మక సూచనలు చేయడంలో విపక్ష పార్టీలు విఫలం అయ్యాయి. కావున ఎన్టీఏ ఉనికిని, దాని చుట్టూ బలంగా అల్లుకొని ఉన్న అవినీతి చట్రాన్ని బద్దలు కొట్టాలి. లేదంటే కంటితుడుపు చర్యగా పేపర్ లీకేజీలో దళారి పాత్ర పోషించిన కొద్దిమంది నేరస్తులను బలి ఇవ్వడం, ఎన్టీఏలోని కొద్దిమంది అధికారులను తొలగించడం వంటి కసరత్తుగా మిగిలి పోతుంది. ఇంత ఆగ్రహం, ఆందోళన చెలరేగిన నేపథ్యంలో అసమర్థ ఎన్టీఏను రద్దుచేసి, తిరిగి రాష్ట్రాల స్థాయిలోనే మెడికల్ అడ్మిషన్స్‌కు ప్రవేశ పరీక్ష నిర్వహించాలనే డిమాండ్ ను కూడా పునఃపరిశీలించడం అవసరం. ఉమ్మడి జాబితాలోని విద్యపై రాష్ట్రాల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగ ఫెడరల్ సూత్రాలను కాలరాస్తున్న విద్యా కేంద్రీకరణ విధానానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. పేపర్ లీకేజి సమస్య అనేది నేడు కొత్తగా తలెత్తినది కాదు. గతంలో కూడా మెడికల్, ఇంజినీరింగ్, వంటి కోర్సులకు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలోనూ అక్రమాలు, అవకతవకలు, లీకేజీలు చోటుచేసుకున్నాయి. చదువులంటే మెడికల్, ఇంజినీరింగ్, కంప్యూటర్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ కోర్సులు అన్న భావన బలపడి పోయింది. జేఈఈ, నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు పొందడమే మహా యజ్ఞమైంది. మిగతావన్నీ కొరగానివిగా, అర్భకుల చదువులుగా భావించే అపోహ బలపడ్డాయి. ఇదే అదనుగా కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి. కోటళల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చేశాయి. ప్రైవేట్ రంగం విజృంభించడానికి ఇలాంటి నీట్ పరీక్షల విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. దీనికితోడు సమాజంలో నిరుద్యోగం, ఉపాధి లేమి అంతకంతకూ పెరుగుతుండడంతో పిల్లల భవిష్యత్తు యెడల అంతులేని అభద్రతాభావం తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఈ పరిస్థితులే కార్పొరేట్ విద్యకు, కోట్ల వ్యాపారానికి, కోచింగ్ సెంటర్ల మాఫియా ముఠాలకు కేంద్రాలుగా మారాయి. పిల్లల చదువులు, వారి భవిష్యత్తు పట్ల సమాజంలో ఎంతో ఆసక్తి, ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన ప్రజా ఉద్యమం ద్వారానే మన దేశ విద్యా వ్యవస్థను మార్చడం సాధ్యమవుతుంది. కొత్తగా తీసుకుని వస్తున్న బిల్లు వల్ల మంచి ఫలితాలు వస్తాయని చెప్పడానికి లేదు. లీకులకు అలవాటు పడ్డవారు ఎలాంటి శిక్షలకైనా తెగిస్తారు. కోర్టుల్లో బెయిల్ పొందడం వంటి వెసలుబాట్లను ఉపయోగించుకుంటారు. అందువల్ల సమగ్ర విద్యావిధానంపై చర్చించి, విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలకు నడుంబిగించాలి. కనీసం విపక్షాలయినా ఈ బిల్లు సందర్భంలో ప్రమాణాలపై చర్చివుంటే బాగుంటుంది.

## అమెరికాలో రష్యాపై ఆంక్షల బిల్లు..

మొదటిపేజీ తరువాయి

**ఇరాన్ దాడులు.. సౌదీతో కలిసి విరుచుకుపడ్డ అమెరికా**
2022 నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం నడుస్తోంది . ఉక్రెయిన్‌కు ఐరోపా, అమెరికా నుంచి సహాయం అందుతున్నా.. రష్యాను సైనికంగా, ఆర్థికంగా దెబ్బతీయలేకపోయాయి. అందుకే ఇంధన ఎగుమతులతో పుతిన్ ప్రభుత్వం ఆర్జిస్తున్న ఆదాయాన్ని టార్గెట్ చేసేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. తాజా ప్రతిపాదనలు కూడా అందులో భాగమే. తమకు మద్దతు ఇవ్వాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికాలో పర్యటించిన నేపథ్యంలో సెనెట్‌లో ఈ ఓటింగ్ జరగడం గమనార్హం.

ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి పశ్చిమ దేశాల హెచ్చరికలను పట్టించుకోకుండా రష్యా (=బంంఋ) నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోన్న సంగతి తెలిసిందే. డిస్కౌంట్ ధరలో భారత రిఫైనరీలకు ముడి చమురు లభిస్తోంది. చైనా, జపాన్‌తో పాటు కొన్ని ఐరోపా దేశాలు కూడా ఈ ఇంధనాన్ని కొంటున్నాయి. ఈ బిల్లు ఓకే అయితే భారత్‌పై పరోక్షంగా టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ప్రస్తుతానికి వాణిజ్య ఒప్పందాల్లో ఎలాంటి మార్పులు లేవు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు.

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూలై29: దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతులు మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్తర్వులను మంత్రి సురేఖ గారు అందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్‌జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రతపై సెయింట్ థామస్(అల్టిట్యూడ్) హైస్కూల్లో అవగాహన సదస్సు

**•విద్యార్థులే రోడ్డు భద్రతకు రాయబారులుగా మారాలి: డీటీఓ అఫ్రీన్ సిద్ధిఖీ**



**ఎల్కతుర్తి, జూలై 29(జనసముద్రం)**

విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఎల్కతుర్తిలోని సెయింట్ థామస్ హైస్కూల్లో బుధవారం రోడ్డు రవాణా -- టూ వీలర్ హెల్మెట్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా అధికారి (డీటీఓ) అఫ్రీన్ సిద్ధిఖీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వైష్ణవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీటీఓ అఫ్రీన్ సిద్ధిఖీ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ జరిమానాల నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదని, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల తలకు తీవ్రమైన గాయాల నుంచి రక్షణ లభిస్తుందని, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల చిన్న ప్రమాదం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రతి సారి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించేలా గుర్తు చేయాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ప్రాముఖ్యత, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు తెలియజేసి సమాజంలో రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను అన్ని పాఠశాలల్లో తరచూ నిర్వహించాలని, విద్యార్థుల ద్వారా ప్రతి కుటుంబానికి రోడ్డు భద్రత సందేశం చేరేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి కార్యక్రమాలకు సెయింట్ థామస్ హైస్కూల్ యాజమాన్యం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు లావణ్య, సరిత, సురేష్, ఆశా బేగం, రమేష్, సుమలత, లత, కృష్ణ, కవిత, కళ్యాణి, స్వప్న తదితరులు, పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి బీజేపీ లడాయి.



**జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా నాయకులు డిమాండ్ చేయూడం జరిగింది.

రాష్ట్ర బీజేపీ, భారతీయ జనతా యువ మోర్చా పిలుపు మేరకు ఆమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 15,0000 కోట్లు 40 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

గత ఐదేళ్లుగా ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి ?5,000 చొప్పున అందించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించలేదని, మొత్తం ?15 వేల కోట్ల బకాయి ఉన్నట్లు పేర్కొన్నారు. వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే యువ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ ఆమనగల్లు బిజెపి మండల అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు భగీరథ, బిజెవైయమ్ కల్వకుర్తి అసెంబ్లీ కన్వీర్ పద్మ అనిల్ ముదిరాజ్, ఆమనగల్లు బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, బిజెవైయం నాయకులు కటికల శ్రీశైలం యాదవ్, మధు, కర్ణాకర్, రఘుపతి, శేఖర్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులు సమర్పించిన కూరగాయలతో శాకాంబరుడిగా రుద్రేశ్వరుడు

**•గురు పౌర్ణమి సందర్భంగా వేయి స్తంభాల దేవాలయంలో విశేష పూజలు**

**హనుమకొండ, జూలై 29(జనసముద్రం)**



ఆషాఢ శుద్ధ పౌర్ణమి (గురు పౌర్ణమి) సందర్భంగా చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో బుధవారం విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఉదయం నిత్యారాధన అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి, రైతులు సమర్పించిన ప్రకృతి సహజమైన కూరగాయలతో శాకాంబరుడిగా ప్రత్యేక అలంకరణ చేశారు. పరిసర గ్రామాల రైతులు తమ పొలాలు, పెరట్లో పండించిన బీరకాయ, టమాటా, ఆలుగడ్డ, మునగకాయ, సొరకాయ, వంకాయ, దొండకాయ, మిరపకాయ, కొత్తిమీర, కరివేపాకు, పుదీనా, గుమ్మడికాయ, క్యారెట్, దోసకాయ, గోరుచిక్కుడు, బీన్స్ తదితర కూరగాయలను సుమారు క్వింటాల్ మేర సమర్పించారు. వాటితో స్వామివారికి దండలు తయారు చేసి శాకాంబర స్వరూపంలో అలంకరించి పంచసూక్తాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమై వ్యవసాయ పనులు మొదలైన నేపథ్యంలో, పంచభూతాత్మకుడైన పరమేశ్వరుని అనుగ్రహంతో వర్షాలు కురుస్తున్నందుకు కృతజ్ఞతగా రైతులు ఈ కూరగాయలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని శివపంచాక్షరి మంత్రాన్ని జపించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మాజీ కమిషనర్ అనిల్ కుమార్, ఆయన సతీమణి పద్మజ, వరంగల్‌కు చెందిన సంగీత కళాకారిణి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు మణికంఠ శర్మ, ప్రణవ్, శ్రవణ్ పూజలు నిర్వహించారు. రుద్రేశ్వర సేవా సమితి సభ్యులు శ్రీనివాస్, జ్యోతి, ఆంజనేయులు, భువనగిరి మాధవరావు, వంశీతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ ఈవో అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

# ఘనంగా ప్రారంభమైన పోకల దమ్మక్క యాత్ర మహోత్సవం.



**జన సముద్రం న్యూస్ జూలై 29 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి కి పూజలు అందించిన మహా భక్తురాలు పోకల దమ్మక యాత్ర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య ప్రారంభమైన ఈ యాత్ర భారీ ర్యాలీగా పట్టణ ప్రధాన వీధుల గుండా కొనసాగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ , శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదర్,

ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ అనంతరం శ్రీ పోకల దమ్మక్క విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు పూలమాల వేసి, ఆమె సేవలను స్మరించుకున్నారు.

అనంతరం తానిషా మండపం వెనుక ఉన్న టిటిడి కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిరెడ్డిగూడ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**•బస్సు కేటాయించకపోతే మహేశ్వరం డిపో ముందు ఆందోళన -- కంద పెద్ద నర్సింహా హెచ్చరిక**

**కందుకూర్ న్యూస్ (జూలై 29) జనసముద్రం**



రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం సాయిరెడ్డిగూడ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం బస్సు సౌకర్యం లేక రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.

ఇబ్రహీంపట్నం డిపో నుంచి ముచర్ల మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును సాయిరెడ్డిగూడ గ్రామం మీదుగా నడపాలని, అలాగే మహేశ్వరం డిపో నుంచి ప్రత్యేకంగా ఒక బస్సును గ్రామానికి కేటాయించాలని కంద పెద్ద నర్సింహా కోరుతున్నారు. గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు సమయానికి కళాశాలలకు, రైతులు మార్కెట్లకు, ప్రజలు ఆసుపత్రులు మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏమ్ఆర్పిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహా మాట్లాడుతూ, ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెంటనే సాయిరెడ్డిగూడ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, లేదంటే గ్రామ ప్రజలతో కలిసి మహేశ్వరం ఆర్టీసీ డిపో ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు, ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించి సాయిరెడ్డిగూడ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కంద పెద్ద నర్సింహా డిమాండ్ చేస్తున్నారు.

# సర్పంచ్ కొంగళ్ల అనిత అధ్యక్షతన విజయవంతంగా గ్రామసభ



**కందుకూర్ న్యూస్ (జూలై 29) జనసముద్రం**



కందుకూర్ మండలం లోని సాయిరెడ్డిగూడ గ్రామపంచాయతీలో సర్పంచ్ కొంగళ్ల అనిత అధ్యక్షతన గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు.

ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సూచనలను అధికారులు నమోదు చేసి, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గ్రామసభలో జలసిరి కార్యక్రమం, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలు, సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కొంగళ్ల అనిత కోరారు.

ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఉప సర్పంచ్ సకీలాల శ్రీను,సంబంధిత శాఖల అధికారులు, వార్డు సభ్యులు బొర్ర అశోక్, తెరటి శ్రీనివాస్ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాకంభరీ అలంకారంలో భక్తులకు కనువిందు చేసిన భద్రకాళి అమ్మవారు

**•15 రోజుల శాకంభరీ నవరాత్రులు పూర్ణాహుతితో ముగింపు**

**•వర్షాన్ని లెక్కచేయకుండా తరలివచ్చిన వేలాది మంది భక్తులు**

**హనుమకొండ, జూలై 29(జనసముద్రం)**





వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత 15 రోజులుగా వైభవంగా నిర్వహించిన శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు బుధవారం ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. చివరి రోజున అమ్మవారిని శాకంభరీ దేవిగా సుమారు 4 వేల కిలోల కూరగాయలు, పండ్లతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం 3 గంటలకు ప్రారంభమైన శాకంభరీ అలంకరణ ఉదయం 9.30 గంటల వరకు కొనసాగింది. అనంతరం ఉదయం 10 గంటలకు భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో నిండిపోయింది. "భద్రకాళి శరణం మమ", "శాకంభరీ శరణం మమ" అనే నామస్మరణలతో ఆలయం మారుమోగింది. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శాకంభరీ అలంకరణ కోసం అవసరమైన కూరగాయలు, పండ్లను భక్తులు మంగళవారం సాయంత్రం నుంచే ఆలయానికి తీసుకొచ్చి అర్చకుల సూచనల మేరకు దండలుగా తయారు చేసి సమర్పించారు. వాటితో అమ్మవారిని శాకంభరీ రూపంలో అలంకరించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అర్చకులు శాకంభరీ దేవి మహిమను వివరించారు. మూర్తి రహస్యంలో 12వ నుంచి 17వ శ్లోకాల వరకు శాకంభరీ దేవి వైభవం ప్రస్తావించబడిందని తెలిపారు. ప్రకృతి సంపదకు ప్రతీకగా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, దుంపలతో అలంకరించిన శాకంభరీ దేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే అన్నపానాదుల కొరత తొలగి సుభిక్షం కలుగుతుందని పేర్కొన్నారు. అమ్మవారి శాకంభరీ అలంకరణను హనుమకొండకు చెందిన డా. మందువ శేషగిరిరావు--రేణుక దంపతులు, హైదరాబాద్‌కు చెందిన ఈమని హరికృష్ణ--స్మిత దంపతులు సౌజన్యంగా నిర్వహించారు. పోలీసు శాఖ సిబ్బంది, ఎన్‌సీసీ వాలంటీర్లు, శ్రీ లక్ష్మీవెంకటేశ్వర, లక్ష్మీ శ్రీనివాస సేవా సమితి సభ్యులు భక్తులకు క్యూలైన్లలో సేవలందించారు. భద్రకాళి సేవా సమితి కన్వీనర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ప్రసాదం పంపిణీ చేయగా, మార్వాడీ మిత్రమండలి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం శాకంభరీ నవరాత్రుల పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. మహోత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పోలీసు శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు, దాతలు, భక్తులకు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదకరంగా వంగిన విద్యుత్ స్తంభం.. అధికారుల నిర్లక్ష్యంపై బొర్ర రాములు ఆవేదన

**కందుకూర్ న్యూస్ (జూలై 29) జనసముద్రం**





కందుకూర్ మండలం లోని సాయిరెడ్డిగూడ గ్రామంలో ప్రమాదకరంగా వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని వెంటనే మరమ్మత్తు చేయాలని గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదని గ్రామానికి చెందిన బొర్ర రాములు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఈ విద్యుత్ స్తంభం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని, అయినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మార్గంలో ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాద భయం నెలకొందని తెలిపారు.

వర్షాకాలంలో బలమైన గాలులు, వర్షాలకు స్తంభం కూలిపోయే అవకాశం మరింత ఎక్కువగా ఉందని, ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరిదని బొర్ర రాములు ప్రశ్నించారు.

# సర్ పక్రియను వేగవంతం చేయాలి.

**•మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్.**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియకు సంబంధించిన గడువు త్వరలో ముగియనున్న నేపథ్యంలో, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎస్ఐఆర్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి తమ ఓటు నమోదును నిర్ధారించుకోవాలని బీజేపీ నేత, మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్. మాట్లాడుతు

ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉన్నందున, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని, అలాగే దొంగ ఓట్లు లేదా అనర్హుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన తెలిపారు.

# ఐటిఐ,కాలేజీలలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి:-ఏఐవైఎఫ్

**●రామంతపూర్ ఏఐవైఎఫ్ గ్రామశాఖ కమిటీల ఎన్నిక**

**జనసముద్రం న్యూస్ జూలై 29: డిండి :-**






నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని రామంతపూర్,చెరుకుపల్లి గ్రామాలలో (ఏఐవైఎఫ్)అఖిల భారత యువజన సమాఖ్య సమావేశాలను బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంలో ఇరు గ్రామాల నూతన గ్రామశాఖ కమిటీలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర పోరాటంలో పాల్గొని పోరాటాలు నిర్వహించి స్వాతంత్రాన్ని సాధించిన అనంతరం 1959 వ సంవత్సరం మే 3వ తేదీన అఖిల భారత యువజన సమాఖ్య ఆవిర్భవించడం జరిగిందని వెలిబుచ్చారు. ఆనాటి నుండి ఈనాటి వరకు అలుపెరగని పోరాటాలు చేస్తూ యువతకు ఒక ఆదర్శ సంఘంగా నిలిచి క్రియాశీలక పాత్రలు పోషిస్తున్న ఏకైక సంఘం అఖిల భారత యువజన సమాఖ్య అని సగర్వంగా తెలిపారు.పాలకులు వస్తున్నారు పోతున్నారు కానీ డిండి మండలాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు.మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,మోడల్ స్కూల్/ కళాశాల,ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ ఉన్నప్పటికీ వాటికి వసతి గృహాలు లేక విద్యార్థులు ప్రతిరోజు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఐటిఐ కళాశాలలో ఇతర జిల్లాలకు సంబంధించిన విద్యార్థులు వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చి విద్యనభ్యసిస్తున్నారు,వాళ్ళు ఉండడానికి హాస్టల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇంటర్ విద్యార్థుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది వెంటనే డిండి కళాశాలలకు వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య పక్షాన డిమాండ్ చేశారు.లేనియెడల భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ సమావేశాల్లో రహమంతపూర్ అఖిలభారత యువజన సమాఖ్య నూతన కమిటీ అధ్యక్షులుగా నక్క వెంకటేష్,కార్యదర్శిగా పెంటమల్ల వెంకటేష్,ఉపాధ్యక్షులుగా సీమర్ల ఆంజనేయులు,సహాయ కార్యదర్శిగా బోయ అన్వేష్,కోశాధికారిగా ఎండి రియాజ్ మరియు చెరుకుపల్లి నూతన కమిటీ అధ్యక్షులుగా ఎల్తూరి నాగార్జున్,కార్యదర్శిగా దేగ అనిల్,కోశాధికారిగా నూతనగంటి ఆంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్,సిపిఐ రహమాంతపూర్ గ్రామశాఖ కార్యదర్శి సోమిడి శివ,రహమాంతపూర్ గ్రామ ఉప్పసర్పంచ్ నక్క రమేష్,నక్క బాలు,నక్క శివ,యతం శివ,యతం కొండల్,జక్కుల హరీష్,మల్లికార్జున రాజు,తోటపల్లి సాయి,తోటపల్లి రమేష్,తోటపల్లి అజయ్,గోరేటి అనిల్,సిమర్ల వంశీ,నాయక్ మధుకర్,ఆలేటి పెద్దిరాజు,ఆలేటి శేఖర్,మీసాల ముత్యం,ముడి గణేష్,గోరటి గణేష్,గోరేటి శివకుమార్,గోరటి రజనీకాంత్,బోయిని అజయ్,దాసోజ్ సాయి,బిళ్ళకంటి అరవింద్,గోరటి ఉపేందర్,మీసాల శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 29, 2026:**





ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, ప్రహరీ గోడ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో నూతనంగా చేపట్టిన వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం కోటపల్లి మండలం అర్జున గుట్ట సమీపంలో గల ప్రాణహిత నది తీరాన్ని సందర్శించి నీటి ప్రవాహం, సమీప పరిస్థితులను మండల తహసిల్దార్ రాఘవేంద్ర, సి.ఐ. కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, నదిలో నీటి ప్రవాహ తీవ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మెనూ అమలు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించి పాఠశాలకు పంపించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులతో ప్రస్తుతం నెలకొన్న వర్ష పరిస్థితులపై సమీక్షించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. ఇండ్లు కూలిపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణుల వివరాలతో జాబితా రూపొందించాలని, గర్భిణుల ప్రసవాలు ఆసుపత్రిలోని జరిగే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారితో సమీక్షించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలి,

**●తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 29, 2026:**






ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను బి.ఎల్.ఓ. సూపర్వైజర్లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, ఈ.ఆర్.ఓ.లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నియమ నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఒక కుటుంబానికి సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు కలిగి ఉండేలా హేతుబద్ధీకరణను చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, వాటికి సంబంధించిన వివరాలు డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. ఎ.ఎస్.డి. జాబితా తయారు చేసిన తరువాత సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యువరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 81 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సమన్వయంతో ప్రక్రియ వేగవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోం శాఖామాత్యులు

**● శ్రీ వసంత నాగేశ్వరరావు గారి జన్మదిన వేడుకలు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 29,**



నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ చీఫ్ విప్ తంగిరాల సౌమ్య గారితో పాటుగా శ్రీ వసంత నాగేశ్వరరావు గారి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మట్టూరి రాజా

ఉన్నత విద్యావంతులు గొప్ప రాజకీయవేత్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి గా, ఆప్కాబ్ (ఏ పీ సీ ఓ బీ) మాజీ ఛైర్మన్ గా, మరియు సీనియర్ రాజకీయ నాయకులైన శ్రీ వసంత నాగేశ్వరరావు గారి 80వ జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామం లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ చీఫ్ విప్ తంగిరాల సౌమ్య గారితో పాటుగా మట్టూరి రాజా గారు పాల్గొని పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయన్ను ఘనంగా సత్కరించారు, మట్టూరి రాజాను వసంత నాగేశ్వరరావు గారు ఆప్యాయంగా పలకరించి కొద్దిసేపు సంభాషించారు పిల్లల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారుఈ వేడుకల్లో మట్టూరి రాజా తో పాటు ఆయన సన్నిహితులు దాములూరు మధు సూధన్ రావు మల్లెల కోటేశ్వరరావు (బుల్లెట్ బాబు) బండి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సర్ (ఎస్ఐఅర్)పై సమీక్ష సమావేశం

**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం జూలై 29 బుధవారం**



గంగారం మండలం తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం అన్ని పార్టీల అధ్యక్షులు బిఎల్ఏ లతో తహసిల్దార్ బి. బాలకిషన్ సమావేశం జరిగింది. గంగారం మండల సర్ అమలుపై చర్చ జరిగింది. చనిపోయిన ఓటర్ ను సరి చేసుకోవాలని పూర్తిచేసిన సర్ అప్లికేషన్ ఫామ్ లను బిఎల్ఓ లకు అందించాలని ఆగస్టు మూడవ తేదీ లోపు సర్ ను సాధ్యమైనంత వరకు పూర్తి చేయాలని తహసిల్దార్ అన్నారు. హాజరైన గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ముడిగా వీరభద్ర పోతయ్య కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లు ముడిగా విజయ్ కుమార్ సువర్ణపాక దీపక్. బిఆర్ఎస్ ఇరుప సురయ్య మండల అధికారులు డిప్యూటీ తహసిల్దార్ ఆర్ఐ దారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 29, 2026:**



జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేంద్ర రాథోడ్, ఎయిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చర్యలను మరింత పటిష్టం చేసి, జిల్లాలో స్క్రీనింగ్ సేవలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో బహుళ రంగాల కార్యాచరణ వ్యూహం లక్ష్యాలను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని సూచించారు. చికిత్స పరిధిలోకి రాని హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులను గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించడంతో పాటు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన బహిరంగ ప్రదేశాలలో స్వీయ ప్రమాద అంచనా క్యూఆర్ కోడ్లను ఏర్పాటు చేసి స్వచ్ఛంద పరీక్షలను ప్రోత్సహించాలని, తద్వారా ప్రజలు ప్రమాదాన్ని అంచనా వేసుకుని సమీపంలోని పరీక్షా కేంద్రాలకు స్వయంగా వెళ్తారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్మికులు, అధిక ప్రమాదం ఉన్న కార్మిక వర్గాల కోసం ప్రత్యేక ఆరోగ్య, హెచ్ఐవి స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక సంరక్షణ, మద్దతు, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. హెచ్ఐవి బాధితుల సంక్షేమానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులు సంబంధిత ఆన్లైన్ పోర్టల్ల ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. ఎయిడ్స్ బాధితుల సహాయార్థం, ప్రజల సౌకర్యం కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1097 ఏర్పాటు చేయడం జరిగిందని, సందేహాల నివృత్తి, సమాచారం కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలో హెచ్ఐవి నియంత్రణ చర్యల పురోగతిని వివరించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవలు మరింత చేరువయ్యేలా చెన్నూర్ లో నూతన ఐసీటీసీ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసీటీసీ కౌన్సిలర్లు, లింక్ ఆర్ట్ సెంటర్ సిబ్బంది, హెచ్ఐవి పాజిటివ్ నెట్వర్క్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు గుర్తింపు కార్డు...ప్రభుత్వ సంక్షేమ పథకానికీ అనుసంధానం కాదు

**● అపోహలు నమ్మవద్దు...**

**● జిల్లా కలెక్టర్ కె హైమావతి.**

**జనసముద్రం న్యూస్ సిద్దిపేట జూలై 29: (కోహెడ ప్రసాదరావు)**



సిద్ధిపేట జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్-2026) కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో వస్తున్న వదంతులను నమ్మకూడదని జిల్లా కలెక్టర్ హైమావతి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.ఓటరు గుర్తింపు కార్డు ( ఓటర్ ఐడి ఈపిఐసి) ఏ ప్రభుత్వ సంక్షేమ పథకానికీ, రేషన్ కార్డు, పెన్షన్, రైతు భరోసా, ఆరోగ్య పథకాలు లేదా ఇతర ప్రభుత్వ సేవలతో ఎటువంటి విధంగానూ అనుసంధానం చేయబడలేదని ఇది కేవలం ఓటు హక్కును వినియోగించుకునేందుకు మాత్రమేనని తెలియజేయటం మైనదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కొంతమంది ప్రజల్లో "ఎన్యూమరేషన్ ఫారం సమర్పిస్తే ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయి" లేదా "ఓటరు కార్డు ఇతర ప్రభుత్వ పథకాలతో లింక్ చేయబడుతుంది" అనే తప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు గమనించామని అన్నారు. ఇలాంటి ప్రచారాలు పూర్తిగా అవాస్తవమని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లు, తమకు కేటాయించిన బూత్ లెవల్ ఆఫీసర్ (బి.ఎల్. ఓ.)కు లేదా సమీప హెల్ప్డెస్క్ లో బి ఎల్ ఓవివరాలు తెలుసుకొని వీలైనంత త్వరగా తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని కోరుతున్నాము.

ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించడం ద్వారా ఓటరు వివరాలు సరైన విధంగా ఓటరు జాబితాలో నమోదు చేయబడటానికి, సరిదిద్దబడటానికి , ఎన్నికల సంఘం రికార్డులు నవీకరించబడటానికి మాత్రమే ఉపయోగపడుతుందని అన్నారు.

ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బి ఎల్ వో, ఈ ఆర్ వో కార్యాలయం లేదా ఏర్పాటు చేసిన హెల్ప్డెస్క్ ను సంప్రదించి సరైన సమాచారం తెలుసుకోవాలని, సామాజిక మాధ్యమాలు లేదా ఇతర మార్గాల ద్వారా వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

# సాహిత్య రంగంలో డా. సి. నారాయణ రెడ్డి సేవలు చిరస్మరణీయం...

**● జ్ఞానపిఠ అవార్డు గ్రహీత సీ. నా రే 96వ, జయంతి వేడుకలు..**

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 29:( కోహెడ ప్రసాదరావు)**



ప్రఖ్యాత కవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ సి. నారాయణ రెడ్డి 96వ,జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద సి నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు .

మహాకవికి ఘనంగా నివాళులర్పించారు.తన కలంతో తెలుగు భాషకు అపూర్వమైన వైభవాన్ని చేకూర్చిన సినారె గారు కవిత్వానికి కొత్త దిశను చూపారని, సాహిత్యం, గేయం, గజల్, సినీగీతం, పరిశోధన, ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేసి తెలుగు జాతి గర్వించే మహనీయుడిగా నిలిచారని కొనియాడారు.

సినారె రచనలు మానవీయ విలువలు, ప్రేమ, ప్రకృతి, సామాజిక చైతన్యం, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని, తెలంగాణ నేల గర్వించే మహనీయుడిగా, తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన సాహితీ శిఖరంగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్త, పిడిశెట్టి రాజు, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మంద మల్లేశం, సామాజిక కార్యకర్త రాచూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 30**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ఉత్సవాలకు ముఖ్య అతిధిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై హారతి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- మంత్రి పొన్నం ప్రభాకర్

**జన సముద్రం న్యూస్ కో హెడ, జూలై 29: (కోహెడ ప్రసాదరావు)**




సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, తాగునీటి సమస్యలు, వ్యవసాయ రంగం, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు, పంచాయతీరాజ్, రోడ్లు, విద్యా రంగం, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశానికి గైర్హాజరైన విద్యుత్ శాఖ ఏఈ తీరుపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ సభలకు సైతం ఏఈ హాజరుకావడం లేదని సర్పంచులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ప్రజలకు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాతవాహన యూనివర్సిటీ పనుల కోసం రూ.15 లక్షలు చెల్లించినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ ఎందుకు ఇవ్వలేదని మంత్రి అధికారులను నిలదీశారు. సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించి విద్యుత్ కనెక్షన్ అందించాలని ఆదేశించారు.

హుస్నాబాద్ మండలంలో మంజూరైన 240 ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటికే 210 ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన ఇండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, నిర్లక్ష్యం చేస్తే ఆయా ఇళ్ల మంజూరులను రద్దు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన గ్రామాలకే తదుపరి విడతలో ప్రాధాన్యతనిస్తూ అదనపు ఇండ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్ టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో మంజూరైన అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

పొట్లపల్లి, పందిళ్ళ, కోహెడ రూట్లలో తక్షణమే ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈ ఊరికి బస్సు రాలేదు అనే మాట నా దృష్టికి రావద్దని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో, తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రైతులకు ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో అధిక దిగుబడి వచ్చే పంటలను ప్రోత్సహించాలని తెలిపారు.

హుస్నాబాద్ మండలానికి సమీపంలో నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉన్నందున, మండలంలోని గ్రామాల్లో ఆయిల్ ఫామ్ సాగును విస్తృతంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ పిట్లు ఏర్పాటు చేసి భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామంలో జలశక్తి సంరక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నీటి సంరక్షణలో ముందుండే గ్రామాలు అభివృద్ధిలోనూ ముందంజలో ఉంటాయని పేర్కొన్నారు. రెండున్నర ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి ఉన్న అర్హులైన రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు రూ.2.50 లక్షల సహాయంతో వ్యవసాయ బావులను తవ్వుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, సౌకర్యాలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి సమస్యను సమష్టిగా చర్చించి పరిష్కరించుకుందామని, హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి, ఎంపీడీఓ సురేష్, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ శివయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన చైర్మన్: పాణ్యం.సుబ్రహ్మణ్యం స్వామి

- గురు పౌర్ణమి సందర్భంగా మహిళా గురువు కి పాద నమస్కారాలు నూతన విద్యార్థి
- నూతన విద్యార్థి తల్లిదండ్రులు
- వెంకట కుమార్,రాజేశ్వరి దంపతులు

**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ జులై 29**

రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పి లోకేష్ బాబు

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరం పాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02( హెచ్ డబ్ల్యు ) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగి పాణ్యం వెంకట కుమార్, రాజేశ్వరి,దంపతుల రెండవ కుమారుడిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించిన చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి

వివరాలలోకి వెళితే తల్లిదండ్రులు వెంకట కుమార్, రాజేశ్వరి, దంపతుల పెద్ద కుమారుడిని శ్రీ చైతన్య రాజంపేట పట్టణం ప్రైవేట్ పాఠశాలలోను రెండవ కుమారుడిని మక్కా పబ్లిక్ స్కూల్ ముక్కావారి పల్లెలోనూ చేర్పించి తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగులుగా




పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించి చదివించాలి అన్న వారి సంకల్పం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి గమనించి ప్రత్యేకంగా గుర్తించి తల్లిదండ్రులకు తనదైన శైలిలో మయమరిపించే విధంగా ఒప్పించి పెద్ద కుమారుడిని ముక్కా వారి పల్లె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ కుమారుడిని ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02( హెచ్. డబ్ల్యు )



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు నాగి పోగు పవిత్ర వారిని సంప్రదించి తల్లిదండ్రులను సంప్రదించి గురు పౌర్ణమి సందర్భంగా వెంకట కుమార్, రాజేశ్వరి దంపతుల రెండవ కుమారుడిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగింది.

గమనిక:2006 వ సంవత్సరము నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చైర్మన్ ఏకగ్రీవం చేయడం తనదైన శైలిలో ముద్ర వేసుకుని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల నమోదు తన భుజస్కంధాల పైన మోస్తూ విద్యార్థులను నమోదు చేయించడం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి రాష్ట్రం లోనే ఒక ప్రత్యేక గుర్తింపుగా మిగులారు అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు వారికి టిట్వార్ ద్వారా మంత్రుల వాట్సప్ గ్రూపుల ద్వారా మేధావులు తెలిపారు.

# ద్వారకాతిరుమలలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు..

- ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా గ్రామోత్సవం.

ద్వారకాతిరుమలలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు మురళి బాబు , భజన మిత్రబృందం, ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఉదయం నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కోలాహలంగా సాగాయి. గురు పౌర్ణమి సందర్భంగా అర్చకులు సాయిబాబాకు వేదమంత్రాల నడుమ ప్రత్యేక అభిషేకం, అర్చనలు, విశేష పూజలు



ఘనంగా నిర్వహించారు. బాబాను దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు భారీ స్థాయిలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాలుపంచుకుని బాబాను దర్శించుకోవడంతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించి తరించారు.సాయంత్రం వేళ సాయిబాబాను దివ్య సుందరంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాట నృత్యాలు నడుమ క్షేత్ర పురవీధుల్లో గ్రామోత్సవం ఎంతో వైభవంగా సాగింది. ఈ గ్రామోత్సవం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. బాబా నామస్మరణతో ద్వారకాతిరుమల పురవీధులు మార్మోగాయి.

# ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో గురు పౌర్ణమి వేడుకలు

**జనసుద్రం న్యూస్ అమడగూరు 29/07/2026**

అమడుగూరు స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో మరియు జెకేపల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో బుధవారం నాడు గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు గురు పౌర్ణమి పండుగ సందర్భంగా వే లాదిమంది బ క త్తాధులు తరలివచ్చారు ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు ఏ కొత్తపల్లి గ్రామానికి చెందిన రామలింగప్ప కుమారుడు ఆదర్శ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు జెకెపల్లి సాయిబాబా ఆలయంలో కాలవపల్లి



శ్రీనివాసులు నాయుడు జవ కుల గ్రామం అన్నదాన కార్యక్రమాలు భారీగా నిర్వహించారు అనంతరం సాయిబాబా చిత్రపటాన్ని అమ్మడుగూరు పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి మండలంలోని భజన కళాకారులు భజనలతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సోలుకుంటల వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు దేవాలయ స్థల దాతలు కీర్తిశేషులు కరణం లక్ష్మిన రావు మరియు సావిత్రమ్మ కుమారులు కాంతి స్వామి అలియాస్ గురు మహరాజులు కుటుంబ సభ్యులు కరణం మురళి స్వామి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ప్రకాష్ రెడ్డి బాలకృష్ణ ఇండ్లుర్రు లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ నాయక్ డాక్టర్ లక్ష్మీనారాయణ రవికుమార్ టి హోటల్ శేఖర్ మరియు జెకేపల్లి సాయిబాబా ట్రస్ట్ సిబ్బంది గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# హేమాద్రి క్షేత్రంలో గురుపౌర్ణమి సందర్బంగా గిరి ప్రదక్షిణ..

**కీసర మండల్, మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**



రాంపల్లి దాయరలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి.ఇందులో చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల నుండి వందలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణ మహోత్సవంలో పాల్గొని తదనంతరం శ్రీ వెంకటేశ్వ స్వామి దర్శనం చేసుకొని స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.స్వామి వారి సేవలో కీసర సిఐ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ హనుమంత్ రెడ్డీ మాట్లాడుతూ ఉత్సవం విజయవంతం చేసిన భక్తులకు, మరియు దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ జిల్లాలో ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ నూతన కమిటీ నియామకం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా (జూలై 29)**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ నూతన జిల్లా కమిటీ నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్ర కిషన్ నాయక్ సమక్షంలో 18 మంది సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎం.డి. జిలాని, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గుప్తా, కరీంనగర్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కె. మల్లయ్య, జిల్లా లీగల్ అడ్వైజర్ కె. సౌమిత్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారితో పాటు పలువురు ఆర్టీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచుతూ పారదర్శక పాలనకు ఆర్టీఐ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు తమపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధంగా సేవలందిస్తామని పేర్కొన్నారు.

# ఇంటింటికి కూటమి ప్రభుత్వం పలాలు




**డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 29**

కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల అభివృద్ధి మరియు సంక్షేమం పై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని బుధవారం దప్పేపల్లి గ్రామం బూత్ నెంబర్:5 లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆయన మాట్లాడుతూ ఇంటింటికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు కరపత్రాలను అందించి, అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి, ప్రజలు తెలుసుకోవాలని పేర్కొన్నాడు

అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్కళ్యాణ్,విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారనిఅలాగే రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి గురించి మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి శక్తి వంచన లేకుండా నిధులు తీసుకొస్తున్నాడని కొనియాడారు

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్ , గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ , జడ్పిటిసి అంబాబత్తిన రెడ్డయ్య , మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ కేశవయ్య, కావలి ఆంజనేయులు, మండ్ల రామాంజనేయులు, మళ్ళీ,బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, రెడ్డప్ప రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ఆనంద్, మురళి రెడ్డి, నంబర్ ఓబులేసు, నాగముని,ఆది రెడ్డయ్య, రామిరెడ్డి, రమణయ్య, దోండ్ల వెంకటేశు,పెండెం రామాంజనేయులు, కావలి బుజ్జి, దప్పేపల్లి గ్రామం టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# దేవరశలమ ఆంజనేయస్వామి గుడి భూమి పూజ లో పాల్గొన్న లక్ష్మీప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 29**

లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి గ్రామానికి చెందిన . దేవరశలమ శ్రీ ఆంజనేయస్వామి గుడి భూమి పూజ కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

భూమి పూజ పురోహితుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు తధానంతరం స్వామివారికి టెంకాయ కొట్టి పూజ కార్యక్రమం నిర్వహిచారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్



మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ , గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ , జడ్పిటిసి అంబాబత్తిన రెడ్డయ్య , మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ,మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ లు కేశవయ్య, లక్ష్మీనారాయణ,గ్రామ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ బాలే పెద్దరెడ్డయ్య యాదవ్, వసంతు కృష్ణమోహన్ రెడ్డి, మండ రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, రవి రాజు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్,తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య,నాగముణి, దొండ్ల వెంకటేశు, మచ్చ అంకన్న,ఆది రెడ్డయ్య, నెంబర్ ఓబులేసు, పెండ్యం రామాంజనేయులు, రమణయ్య, ఆనంద్, కావలి బుజ్జి, రామి రెడ్డయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# నవచేతన యాప్ పై అవగాహన

**ని .డి .వి .ఓ .బి . ఊర్మిళ**

**మొగల్తూరు జూలై 29 జనసముద్రం**



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం అంగనవాడి కేంద్రం కోడ్ నెంబర్ 51 నుండి బుధవారం మొగల్తూరు ఐసిడిఎస్ సిడిపిఓ బి.ఊర్మిళ రామన్నపాలెం సెక్టర్లకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవచేతన యాప్ పై కార్యకర్తలు కు అవగాహన కల్పించారు. ఆగస్టు ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహణపై దిశ నిర్దేశం కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నరసాపురం మండలం తూర్పు తాళ్ళు సెక్టార్ సూపర్వైజర్, రామన్నపాలెం సెక్టర్ ఇన్చార్జి సూపర్వైజర్ సిహెచ్ దుర్గ భవాని, రామన్నపాలెం సెక్టార్ పరిధి అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి అనుబంధ సంస్థ ఆప్మెల్‌లో 'సోలార్' వెలుగు

- 300 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి
- సీసీ, ఆర్‌సీసీ రోడ్ల ప్రారంభం
- సోలార్ తో ఏటా రూ.24 లక్షల విద్యుత్ ఖర్చు ఆదా
- ఈ ఏడాది రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభం నమోదుపై హర్షం
- స్వర్ణోత్సవ సంవత్సరంలో బహుముఖ వ్యాపార విస్తరణకు పిలుపు



విజయవాడలో ఉన్న సింగరేణి అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ (ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్) స్వర్ణోత్సవాల సందర్భంగా ప్లాంట్ లో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్లాంటులో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు, ఆర్ సి రోడ్లను కూడా ఆయన ప్రారంభించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మార్గనిర్దేశంలో సింగరేణితోపాటు అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ ను బహుముఖంగా విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. 50 ఏళ్ల ఆప్మెల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.63.13 కోట్ల టర్నోవర్, రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభాలను ఆర్జించడంపై ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. గత ఏడాది రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఆప్మెల్‌ను సందర్శించిన సమయంలో ఇచ్చిన దిశానిర్దేశం, స్ఫూర్తితో సాధించిన విజయంగా అభివర్ణించారు. అలాగే ప్లాంట్‌ను సందర్శించిన సమయంలో ప్లాంట్ లో సౌకర్యాల మెరుగుదలకు హామీ ఇచ్చారని ,ఆయన ఆదేశాల పైన ప్లాంట్ ఆవరణలో సిసి, ఆర్సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు.

సెప్టెంబరు 1, 1976 లో ప్రారంభమైన ఆప్మెల్ సంస్థ ఈ ఏడాది స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రస్తుతం ప్లాంటులో తయారు చేస్తున్న యంత్ర పరికరాలు, విడిభాగాలతో పాటు రానున్న రోజుల్లో వివిధ పరిశ్రమల ఆధునిక అవసరాలను పరిగణనలోనికి తీసుకొని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలన్నారు. ఆప్మెల్ అభివృద్ధికి, ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవడానికి, తద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి సింగరేణి సంస్థ ఎప్పుడు సహకరిస్తూనే ఉంటుందన్నారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో విద్యుత్ ఖర్చులలో భారీ ఆదా ఆప్మెల్ ప్లాంటు విద్యుత్ మరియు కాలనీ అవసరాలు కలిపి ప్రతీ ఏడాది 60 లక్షల రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం రూ.1.24 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సోలార్ ప్లాంట్ తో ఏడాదికి 24 లక్షల రూపాయలు ఆదా అవుతుంది. ఐదేళ్లలో పెట్టుబడి మొత్తాన్ని రాబట్టుకోవచ్చు. అలాగే పర్యావరణ హిత చర్యలకు ప్రోత్సాహం అందించినట్లు అవుతుంది.

ఆప్మెల్ ఛైర్మన్ ఎన్‌వికె శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంస్థ అభివృద్ధికి చేపట్టబోయే ప్రణాళికలను వివరించారు. సింగరేణి, కోల్ ఇండియా, ఎన్‌ఎండీసీ సంస్థల నుంచి లభించిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేశామని వెల్లడించారు.

కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ(కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. విజయవాడ ఆప్మెల్ నుంచి ఎండి ఎర్రన్న ఇంకా ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో నగరంలో విస్తృతంగా పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

**కృష్ణానగర్‌లో వరద నివారణ, డ్రైనేజీ అభివృద్ధి పనుల పరిశీలన**

**హాట్‌స్పాట్లలో డీ-వాటరింగ్, పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశం**



నగరంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బుధవారం నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, డీ-వాటరింగ్, వరద నివారణ, డ్రైనేజీ నిర్వహణ, పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కృష్ణానగర్ బీ-బ్లాక్‌లోని కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాన్ని సందర్శించిన ఎండీ, గత రెండేళ్లుగా వర్షాకాలంలో ఎదురవుతున్న నీటి నిల్వ సమస్య పరిష్కారానికి చేపట్టిన ప్రత్యేక డ్రైనేజీ లైన్, వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి, మురుగునీటి ప్రవాహ మార్గాల మెరుగుదల పనులను సమీక్షించారు.

దాదాపు రెండు గంటలపాటు ప్రాంతాన్ని పరిశీలించిన ఎండీ, ప్రత్యేక డ్రైనేజీ లైన్‌తో నిర్మాణం పనుల వల్ల కృష్ణానగర్‌లో వర్షపు నీటి నిల్వ సమస్య గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. గత సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం వర్షం ఆగిన కొద్ది సమయంలోనే నీరు వేగంగా తొలగిపోతుండటంతో స్థానిక ప్రజలకు ఉపశమనం లభించినట్లు అధికారులు వివరించారు.

అయితే, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే నాలాలు, మ్యాన్‌హోళ్లలో పూడికతీత పనులను నిరంతరాయంగా కొనసాగించాలని ఎండీ ఆదేశించారు. మ్యాన్‌హోళ్లు, నాలాల నుంచి వెలికితీసిన పూడికను రహదారులపై నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు తరలించాలని స్పష్టం చేశారు.

అనంతరం పంజాగుట్ట ప్రాంతాల్లో పర్యటించిన ఎండీ నగరంలోని అన్ని హాట్‌స్పాట్ ప్రాంతాల్లో వర్షపు నీటి నిల్వ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, రహదారులపై నీరు నిలిచిన వెంటనే డీ-వాటరింగ్ పంపులను ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపదికన తొలగించాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ ప్రవాహానికి ఎక్కడైనా ఆటంకం ఏర్పడితే తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

అన్ని స్థాయిల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, హాట్‌స్పాట్లు, మ్యాన్‌హోళ్లు, నాలాలు, డ్రైనేజీ వ్యవస్థలపై అప్రమత్తంగా ఉండాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. జిహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

పంజాగుట్టలో 450 మి.మీ. డ్రైనేజీ ప్రధాన పైప్‌లైన్‌తో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పంజాగుట్ట ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మురుగునీటి పొంగిపొర్లే సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా జలమండలి కీలక పనులను విజయవంతంగా పూర్తి చేసింది.

ఈ పనుల్లో భాగంగా అగర్వాల్ ఐ హాస్పిటల్ ఎదురుగా నుంచి సితారా గ్రాండ్ వరకు 450 మి.మీ. వ్యాసం గల కొత్త డ్రైనేజీ ప్రధాన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు.

అలాగే, కొత్త డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న 300 మి.మీ. తాగునీటి పైప్‌లైన్‌ను విజయవంతంగా మార్పిడి (షిఫ్టింగ్) చేసి, డ్రైనేజీ ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టారు.

పంజాగుట్ట ఆటో స్టాండ్ వద్ద పూర్తిగా పూడికతో మూసుకుపోయిన 250 మి.మీ. వ్యాసం గల రెండు డీఐ పైప్‌లైన్లను తొలగించి, వాటి స్థానంలో 450 మి.మీ. వ్యాసం గల కొత్త డ్రైనేజీ లైన్‌ను ఏర్పాటు చేశారు.

ఈ పనుల పూర్తితో పంజాగుట్ట--అమీర్‌పేట్ ప్రధాన రహదారి, శ్రీనగర్ కాలనీ ఎక్స్‌రోడ్డు, పంజాగుట్ట ఆటో స్టాండ్ ప్రాంతాల్లో తరచుగా ఎదురవుతున్న మురుగునీటి పొంగిపొర్లే సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం లభించింది.

# తక్కువ ధరకే లభించే విదేశీ బంగారం ఆశ చూపి రూ. 2 కోట్లు మోసగించిన అంతర్రాష్ట్ర నేరస్థుడి అరెస్ట్

- దుబాయ్, శ్రీలంకల నుండి తక్కువ ధరకు బంగారం తెప్పిస్తానని నమ్మించి కోట్లాది రూపాయల మోసం
- వ్యవస్థీకృత నేర ముఠా (హాతీస్త్రఘఅఅఓవఒ జతీఅఎవ రాఎఅఒఅఘ్వ) సభ్యుడిపై దీచీూ 'అర్గనైజ్డ్ క్రైమ్' సెక్షన్ల కింద కేసు నమోదు, రిమాండ్

తక్కువ ధరకే విదేశీ బంగారం ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజలకు ఆశ చూపి, కోట్ల రూపాయల సొమ్మును కాజేసిన అంతర్రాష్ట్ర నేరస్థుడు, వ్యవస్థీకృత నేర ముఠా సభ్యుడైన కొండాపురం లక్ష్మీకాంత్ రెడ్డిని హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (జజూ) పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

కేసు వివరాలు: సనత్ నగర్‌కు చెందిన రాకేష్ బలరాం గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ నెల మొదటి వారంలో హైదరాబాద్ సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో కేసు (జతీఅఎవ చీశీ. 147/2026 ఖ/ం 111(2)(ఎ),(3)(4), 318(4), 351(2) దీచీూ, 2023) నమోదు చేయబడింది. అడిషనల్ సీపీ (క్రైమ్స్) ఎం. శ్రీనివాస్, ఖూూ గారి పర్యవేక్షణలో, సీసీఎస్ డిసిపి వా. చైతన్య కుమార్, ఖూూ గారి మార్గదర్శకత్వంలో మరియు ఏసీపీ మల్లికార్జున చౌదరి గారి సూచనల మేరకు ఎస్ఐ గోపి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించారు. ఆధారాలు సేకరించిన అనంతరం ముద్దాయి లక్ష్మీకాంత్ రెడ్డి (స్వగ్రామం: అయ్యవారిపల్లి, కోయిల్ కొండ మండలం, మహబూబ్ నగర్ జిల్లా) ని పోలీసులు అరెస్ట్ చేసి, 12వ అదనపు చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా కోర్టు అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

నేర విధానం: నిందితుడు తనకు విదేశీ బంగారం వ్యాపారులతో పరిచయాలు ఉన్నాయని, దుబాయ్ మరియు శ్రీలంకల నుండి ముంబై మార్గం ద్వారా అతి తక్కువ ధరకే విదేశీ బంగారం తెప్పించి ఇస్తానని బాధితులను నమ్మించేవాడు. దీని కోసం రవాణాకు సిద్ధంగా ఉన్న బంగారు బిస్కెట్ల వీడియోలను వాట్సాప్ ద్వారా పంపి బాధితులకు నమ్మకం కలిగించేవాడు. అతి తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపి బాధితుడి వద్ద నుండి సుమారు రూ. 2 కోట్ల రూపాయలు కాజేసాడు. ఇదే పద్ధతిలో ఇతరుల నుండి కూడా భారీగా నగదు వసూలు చేసినట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది.

నేర చరిత్ర: నిందితుడిపై గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ కిడ్నాప్, నమ్మకద్రోహం, ఆర్థిక మోసాలు, బెదిరింపులకు సంబంధించి ఆరు తీవ్రమైన కేసులు నమోదై ఉన్నాయి.

1. మహంకాళి పి.ఎస్: Cr.No. 189/2021 (U/s 420, 406 ఖూజ)
2. రాయదుర్గం పి.ఎస్: Cr.No.. 728/2022 (U/s 406, 420 తీ/ష 34 ఖూజ)
3. కెపిహెచ్‌బి పి.ఎస్: Cr.No. 1049/2023 (U/s 354, 427, 506, 509 తీ/ష 34 ఖూజ)
4. మాదాపూర్ పి.ఎస్: Cr.No. 1390/2023 (U/s 504 ఖూజ)
5. కోయిల్ కొండ పి.ఎస్: Cr.No. 122/2024 (U/s 140(3), 118(1), 115(2) తీ/ష 3(5) దీచీూ)
6. పెందుర్తి పి.ఎస్ (విశాఖపట్నం): Cr.No. 411/2025 (U/s 329(4), 78(2), 79, 351(3) తీ/ష 3(5) దీచీూ)

గత కేసుల్లో చాలా వరకు చార్జిషీట్లు కూడా దాఖలయ్యాయి. నిందితుడి నేర చరిత్రను పరిగణనలోకి తీసుకుని, సీసీఎస్‌లో నమోదైన ఈ కేసును 'వ్యవస్థీకృత నేరం'

# అభివృద్ధి సంక్షేమం కూటమికి రెండు కళ్ళు

**యనమల మదన్ మోహన్**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 29**



కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల అభివృద్ధి మరియు సంక్షేమంపై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమం ఈరోజు చౌటపల్లి గ్రామం బూతు నెంబర్ :32 లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నమండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ఆయన మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వంనికి అభివృద్ధి మరియు సంక్షేమశీ రెండు కళ్ళు అని పేర్కొన్నాడు రాయచోటి,నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని ఈ రెండు సంవత్సరాలలో దాదాపు ఇచ్చిన హామీలను కూటమి నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ,గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ గారు, మండల ఉపాధ్యక్షులు చెల్లు శ్రీనివాస్ యాదవ్ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్ , క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ, యూనిట్ ఇంచార్జ్ కావలి ఆంజనేయులు మండల ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్,గ్రామ అధ్యక్షుడు సహదేవ, మురికినాటి వెంకటరమణ, మఠ్రిపాటి వెంకటేశు, ఆదిమూలం గంగయ్య, కోనేటి శ్రీనివాసులు, కుర్ర సునీల్, కావలి కిరణ్,టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# మాజీ కో ఆప్షన్ సభ్యుడు అహమ్మద్ బాష ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 29**

లక్కిరెడ్డిపల్లె కు చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యుడు అహమ్మద్ ను బుధవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి గుండె శస్త్రచికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 2 లక్షలు మంజూరు.

**గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు చొరవ.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 29 దేవరపల్లి.**



గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం, యాదవోలు గ్రామానికి చెందిన చిన్నారి అనిశెట్టి హరిషా గుండె సమస్యతో బాధపడుతుండగా, ఆ కుటుంబానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పెద్ద మనసుతో అండగా నిలిచారు.చిన్నారి అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు మరియు గ్రామ నాయకులు ఇటీవల ఎమ్మెల్యేను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యేతక్షణమే అధికారులతో మాట్లాడి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్.ఓ.సి మంజూరు చేయించారు. దీని ద్వారా చిన్నారి వైద్యం కోసం రూ. 2,00,000 ఆర్థిక సహాయం అందేలా అధికారికంగా చర్యలు తీసుకున్నారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే గారి సేవా సంకల్పం పట్ల యాదవోలు గ్రామ ప్రజలు, చిన్నారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవను మానవత్వంతో మిళితం చేసి ఆదుకుంటున్న ఎమ్మెల్యే చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నియోజకవర్గ ప్రజలకు "గురు పౌర్ణమి" శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 29;**



జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే.

గురు పౌర్ణమి సందర్భంగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్ఞానానికి మార్గదర్శకులైన గురువులను స్మరించుకునే పవిత్రమైన గురు పౌర్ణిమ సందర్భంగా ప్రతి గురువుకూ నా హృదయపూర్వక నమస్సులు. గురువు చూపిన మార్గమే జీవితానికి వెలుగు. వారి ఆశీస్సులు ప్రతి అడుగులో విజయాన్ని, సద్బుద్ధిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 29;**



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు మేరకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా గురువారం దుర్గి మండల పరిధిలో చేపట్టే ఇంటింటికీ తెలుగుదేశం.. ప్రతి ఇంటికీ జూలకంటి ప్రచార కార్యక్రమం యొక్క షెడ్యూల్ వివరాలు..

ఉదయం 10 గంటలకు కోలగుట్ల గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం,

ఉదయం 11 గంటలకు కంచరగుంట గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించిన పీహెచ్ సి ప్రారంభిస్తారు.

ఉదయం 11.30 నిమిషాలకు కంచరగుంట గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం, సాయంత్రం 5 గంటలకు ముటుకూరు గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం, సాయంత్రం 6.30 నిమిషాలకు నెహ్రూనగర్ తండాలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కార్యక్రమం లో పాల్గొంటారని శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న భోగాలు ఆపండి.

### చింతామోహన్‌కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




నెల్లూరు, జులై 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

విమానాశ్రయం ప్రారంభించడానికి 30 కోట్ల రూపాయలు ఖర్చు అవసరమా?
15 వేల మందితో నృత్య ప్రదర్శన నిర్వహించి, ప్రధానికి స్వాగతం పలకడం ఆర్భాటం కాదా? పొదుపు మంత్రం జపిస్తూ, మరో వైపు ప్రజాధనాన్ని వృధా ఖర్చులు చేస్తున్నారు. మన్మోహన్‌సింగ్ తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చినప్పుడు మేము లక్ష రూపాయలు ఖర్చు పెట్టాము. 500 మందితో సింపుల్ గా సభ నిర్వహించాం. ఆగస్టు 1న, భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటాలు, వృధా ఖర్చులను ఖండిస్తున్నాం. చంద్రబాబు నాయుడు రేపో మాపో ముఖ్యమంత్రిగా 19 సంవత్సరాలు పూర్తి చేయబోతున్నారు.
వైయస్సార్ కుటుంబం 11 ఏళ్లు, ఈ రెండు కుటుంబాలే 30 ఏళ్లు పాటు అధికారాన్ని చెలాయించింది. చంద్రబాబు నాయుడు,వైఎస్ఆర్ ఈ రెండు కుటుంబాలు కలిసి 30 ఏళ్లు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఏమి సాధించారు? 10లక్షలకోట్లుఅప్పులుప్రజలకు మిగిల్చారు. 50వేల కోట్లు రూపాయలు, ప్రతి సంవత్సరం వడ్డీ కట్టుతున్నాం.
అటువైపు, ఇటువైపు పాదయాత్రలు చేశారు. ఒక్కో చదరపు అడుగుకు రూ. కోటి రూపాయలు సంపాదించారు. 30 ఏళ్లు ఆ రెండు కుటుంబాలు అధికారం, పెత్తనాన్ని చెలాయించారు. కాపు, బలిజలు 20శాతం ఉన్నారు. ఒక్క రోజు కూడా ముఖ్యమంత్రి పదవి అనుభవించలేదు. టిడిపి లో ఉంటే బలిజ, కాపులు ముఖ్యమంత్రి కాలేరు. వైసిపి లో వుంటే ముఖ్యమంత్రి అవ్వలేరు. కాంగ్రెస్ లోకి రండి. 2029 లో ఖచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారు.
మోడీ విద్యావంతుడు కాదు. రాజ్యాంగం గురించి ఆయనకు తెలియదు. రాజ్యాంగం చదవడానికి ఆయనకు చదువు రాదు. ఆగస్టు నెలలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి, అమిత్ షా రాజ్యాంగాన్ని అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒక్కసారి ముత్తుకూరు వెళ్లండి. పర్యావరణం తీవ్ర ఇబ్బందిగా ఉంది. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు అని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చందనమూడి శివ, ఎస్వీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభ ను జయప్రదం చేయండి

### గూడూరు ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. ప్రో గ్రామ్ ఇన్ ఛార్జి పాశం. సునీల్ కుమార్

నెల్లూరు, జూలై 29, జనసముద్రం జిల్లా ప్రతి నిధి నిధి.

ప్రధానమంత్రినరేంద్రమోదీభోగాపురంఎయిర్‌పోర్టుఆగష్టు1నప్రారంబోత్సవ హంలోభాగంగాఅనకాపల్లిఅసెంబ్లీనియోజకవర్గంలోని టీడీపీకార్యాలయంలోనియోజకవర్గ ఇంచార్జీ పీలా.గోవిందు మరియు అనకాపల్లి నియోజకవర్గం మండల నాయకులు , కార్యకర్తల. అభిమానులు తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి,ఆయా నియోజకవర్గం నుంచి వెళ్ళే బస్సులు మరియు ప్రారంబోత్సవ ని కి వెళ్ళే కార్యకర్తల కు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బోజవసతులు , త్రాగు నీరువంటిమౌలికసదుపాయాలు తగినవిధంగా ఏర్పాటుచేయాలని .ప్రధాన మంత్రి భోగాపురం ప్రోగ్రామ్ ను జయప్రదం చేయాలని కోరిన గూడూరు శాసన సభ్యులు,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ప్రధాన మంత్రి ప్రోగ్రామ్ అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి శ్రీ పాశిశీ.సునీల్ కుమార్ తెలిపారు.

## ఇచ్చినమాటనిలబెట్టుకున్ ప్రభుత్వంకూటమిప్రభుత్వం

- రూ.2.93కోట్లతోయల్లాయిపాలెంలో అభివృద్ధిపనులు
- ఇంటింటికి టిడిపి ప్రచారంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

నెల్లూరు, జులై 29, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం ఎల్లాయపాలెం గ్రామంలో 70 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీసి ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరంఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి మాట నిలబెట్టుకుందన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. కూటమి నాయకులు సమన్వయంతో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను తెలియజేయాలని, అలాగే గ్రామాలలో సమస్యలు ఎదురైతే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన నాటి నుండి యల్లాయిపాలెం పంచాయతీలోరూ. 2.93 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇచ్చిన హామీలతో పాటు ప్రజల సంక్షేమం అభివృద్ధి సమపాలల్లో చేస్తున్నారన్నారు. కోవూరు నియోజకవర్గంలో డెల్టా ప్రాంతంలో రైతులకు ఇబ్బంది లేకుండా పనులు చేశామన్నారు. అలాగే కోవూరులో యువతకు ఉపాధి కల్పించేందుకు ఇఫ్కో కిసాన్ సెజ్ తో పాటు, బిపిఎల్ వంటి పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. దీంతో స్థానికంగా యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో నాయకులు సమిష్టిగా ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వ మాంసం ఉత్పత్తుల అభివృద్ధి సలహామండలి

### జాతీయ సభ్యునిగా.చేవూరు.వినయ్ నారాయణ.



నెల్లూరు, జూలై 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆద్వర్యంలోనిభారత వ్యవసాయపరిశోధనమండలి లో భాగమైన నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ జాతీయ సలహామండలి సభ్యులు గా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరు వినయ్ నారాయణ ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
ఈ ఉత్తర్వులను విజయవాడలో జరిగిన కిసాన్ మోర్చా రాష్ట్ర సమావేశంలోకిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి.కుమారస్వామి బిజెపి రాష్ట్ర సంఘటనా మంత్రి నూకల.మధుఖర్ ద్వారా అందుకున్నట్లు వినయ్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ నారాయణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించి నందుకు పెద్దలు చిగురుపాటి. కుమార స్వామి గారికి నూకల. మధుకర్ గారికి ధన్యవాదాలు తెలిపారు

## పదో రోజుకు చేరిన దస్తావేజు లేఖరుల పెన్డౌన్ ఉద్యమం

మొగల్తూరు, జూలై 29 జనసముద్రం ధనుంజయ్



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో369 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖరులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త పెన్డౌన్ ఉద్యమం బుధవారం పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మొగల్తూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరులు విధులకు దూరంగా ఉండి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీవో369ను వెంటనే ఉపసంహరించుకుని తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు దస్తావేజు లేఖరుల సంఘ అధ్యక్షుడు కొల్లాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యులు పాల్గొని ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను

## మునికూడలిలో మోడల్ పుష్కర్ ఘాట్ పనులను వేగవంతం చేయాలి

### -పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే





తూర్పుగోదావరి/ సీతానగరం/జూలై 29/ జనసముద్రం న్యూస్:

స్థానిక మండలంలోని మునికూడలిలో చేపడుతున్న మోడల్ పుష్కర్ ఘాట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే అధికారులను ఆదేశించారు. బుధవారం పంచాయతీ రాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజా, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్‌లతో కలిసి కాంతిలాల్ దండే మునికూడలిలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీకి తగ్గట్లుగా నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని, పనులన్నింటినీ నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని సూచించారు. కమిషనర్ కృష్ణతేజ మాట్లాడుతూ ఈ ఘాట్‌ను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని, పార్కింగ్, భద్రత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వివిధ శాఖల నిధులను సమీకరించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పనులను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, పంచాయతీ రాజ్ పి.ఆర్.ఎస్.ఈ ఎన్. బాలకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.వి. గిరి, ఆర్ అండ్ బి ఈఈ ఎస్.బి.వి. రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కె. తిలక్ కుమార్, డిపిఓ శాంతామణి, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, ఎంపీడీవో ఎం భారతి, డిప్యూటీ ఎంపీడీవో ఎంవి రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, డాక్టర్ భవాని పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంపొత్తూరి రామరాజు







నరసాపురం జూలై 29 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా నరసాపురం పట్టణంలోని 9, 10 వార్డుల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో నరసాపురం నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, సిమెంట్ రోడ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, ముఖ్యమంత్రి సహాయనిధి, అన్నా క్యాంటీన్లు, మత్స్యకారుల సంక్షేమ కార్యక్రమాలు వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వక కార్యదర్శి అధికార అనంత రామారావు సొసైటీ బ్యాంక్ చైర్మన్ నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అధికారి కిరణ్, సతీష్, మాజీ కౌన్సిలర్ పెమ్మాడి శశిదేవి బస్వానీ నాగమణి, కొప్పినేని శ్రీనివాసు, ప్రసాదు
నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్‌చార్జులు, మహిళా నాయకులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 29:



రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. సీతారాముల విగ్రహాలకు పట్టు వస్త్రాలతో గజమాల తో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వీణా రాఘవాచారి, మనోజ్ కుమారులు వేదమంత్రాలతో కళ్యాణకత్రువును నిర్వహించారు. కళ్యాణ వేడుకలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభతో కుంకుళ్ళమ్మకు ఆషాఢ సారె సమర్పణ.



- శ్రీ కుంకుళ్ళమ్మ వారికి సారే సమర్పిస్తున్న దేవస్థానం ఈవో త్రినాధరావు దంపతులు.



- అమ్మవారికి సమర్పించిన సారే.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉపాలయమైన,శ్రీ కుంకుళ్ళమ్మవారికి బుధవారం దేవస్థానం తరపున వైభవంగా సారెను సమర్పించారు. శ్రీ వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. ముందుగా శ్రీవారి పాదుకా మండపం వద్ద సారెను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. అనంతరం దేవస్థాన ఈవో వేంద్ర త్రినాథరావు దంపతులు, ధర్మకర్తలు, అధికారులు, సిబ్బంది, భక్తులు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ సారెను క్షేత్ర పురవీధుల గుండా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాల మధ్య అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం తరపున సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వానాలతో ద్వారకాతిరుమల క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

## ప్రతి ఇంటికీ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని తీసుకెళ్తున్నాం

- ఉపాధ్యాయులకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయే
- డీఎస్సీ, పీఆర్సీ, ఇంక్రిమెంట్లతో ఉద్యోగులకు న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం
- నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి
- పొదలకూరులోని అగచాట్లపురంలో
- రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమంకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి





నెల్లూరు, జులై 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఈ ప్రచార కార్యక్రమం లక్ష్యం. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ, వారి సమస్యలు,సూచనలను తెలుసుకుంటున్నాం. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన,పిఆర్సి ఇచ్చిన అది తెలుగుదేశం పార్టీకే సాధ్యం. ఐదేళ్ల వైసిపి పాలనలో అంతా సున్నా, నో డిఎస్సీ, నో పిఆర్సీ,నో ఎంక్రిమెంట్. 2014లో సీఎం చంద్రబాబు హయంలో 43 శాతం పీఆర్సీ ఇచ్చిన ఘనత చంద్రబాబుదే. కాకాణి గోవర్ధన్ రెడ్డి లోకేష్ పట్ల అనుచితంగా మాట్లాడడాన్ని తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి.
లోకేష్ ఒక ముఖ్యమంత్రికి మనవడు, ఒక ముఖ్యమంత్రి కొడుకు, ఉన్నత విద్యావంతుడు ఐటీ శాఖలో తన బ్రాండ్ ని చూపిస్తున్న నాయకుడు.
కాకాణి కొవ్వెక్కి మాట్లాడుతున్నాడు.
పేదల భూములు కాజేసి కొవ్వెక్కిన కాకాణికి లోకేష్ విమర్శించే అర్హత లేదు..
కాకాణి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు జాగ్రత్త అంటూ హెచ్చరించిన సోమిరెడ్డి.

## నేడు మనుబోలు గ్రామపంచాయతీలో పల్లెవీక్షణ

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, జూలై 29 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేపట్టిన "పల్లెవీక్షణ" కార్యక్రమం ఈనెల 30న (గురువారం) మనుబోలు గ్రామపంచాయతీలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించడంతో పాటు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను సమీక్షించనున్నారు.

పర్యటనలో భాగంగా కలెక్టర్ ముందుగా యాచవరం ప్రాంతంలో విబిజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన డిస్ట్రిబ్యూటరీ కాలువ పునరుద్ధరణ పనులను పరిశీలిస్తారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలను సమీక్షిస్తారు. అలాగే మనుబోలు గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ ( ఎస్ డబ్ల్యూ పిసి) షెడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలిస్తారు.

మనుబోలు సచివాలయంలోని రైతు సేవా కేంద్రంలో ఛాంపియన్ రైతులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించడంతో పాటు రైతులకు పిఎండిఎస్ కిట్లు, పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తారు. అదేవిధంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలు, పశువుల మేత పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

వెలుగుసెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలెక్టర్ సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు. అనంతరం గ్రామ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.

## స్కీమ్ వర్కర్ల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి






**మొగల్తూరు జూలై 29 జనసముద్రం**

మొగల్తూరు స్కీం వర్కర్ ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈనెల 31 నిర్వహించే కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ మొగల్తూరులో స్కీం వర్కర్లతో కలిసి భారీ ప్రదర్శన చేశారు. అనంతరం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, గత తొమ్మిది సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాల పెంచకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన విమర్శించారు. స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు. గ్యాడ్యుట్, పెన్షన్ లతో కూడిన వేతనాలు అందివ్వాలి అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆశాలు పి బేబీ కుమారి , ఆర్ మార్త, పి బేబీ, కే విజయ, అంగన్వాడీలు జి పెద్దింట్లు, ఎస్ సారమ్మ ,ఏ సీతారత్నం, కే దుర్గ, ఈ పార్వతి, జి శ్వేత, నాయకులు అడ్డల ఏడుకొండలు, గన్నా బత్తుల వీరన్న, చల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, ద్విచక్ర వాహనం ఢీ - వ్యక్తి మృతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, జూలై 29;**



ప్రమాదం లో మరణించిన షేక్ సైదా

పల్నాడు జిల్లా రెంటచింతల మండలంలోని ఎర్రకాలువ వద్ద ఆటో, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం లో కంభంపాడు గ్రామానికి చెందిన షేక్ సైదా (44) సైకిల్ స్పేర్ పార్ట్స్ ను పిడుగురాళ్ల లో కొనుక్కుని తన ద్విచక్ర వాహనం పై కంభంపాడు గ్రామంలో గల తన ఇంటికి వస్తున్న క్రమంలో పాలువాయి గ్రామం నుండి గోలి గ్రామానికి వెళ్తున్న ఆటో, సైదా ద్విచక్రవాహనం బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం లో సైదా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆటో లో ప్రయాణిస్తున్న పరిమళ మరియబాబు కు గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, పరిమళ అఖిల్ కి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనం లో మాచర్ల ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. హైవే రోడ్డు వేశారు గానీ, రోడ్ పై బ్లాక్ స్పాట్ ల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ రూట్లో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## స్టేషన్‌పేట బాలుర వసతి గృహాన్ని సందర్శించిన తహసీల్దార్ ఈ నాగార్జున







**నరసాపురం జూలై 29 జనసముద్రం**

నరసాపురం స్టేషన్ పేటలో బాలుర వసతి గృహాన్ని నరసాపురం తహసీల్దార్ ఈ నాగార్జున బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమైన తహసీల్దార్ వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, వసతి గృహంలో ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వంటశాలను పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పరిశుభ్రతా డ్రైవ్

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 29/ జనసముద్రం న్యూస్ :**

పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్యమే లక్ష్యంగా సీతానగరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని అధికారులు బుధవారం నిర్వహించారు. ప్రతి బుధవారం నాడు ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంగా అధికారులు చేపడుతున్నారు. రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రం చేయడం ద్వారా గ్రామీణ రోడ్లను అద్దంలా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. సేకరించిన తడి, పొడి చెత్తను వ్యర్థ నిర్వహణ కేంద్రాలకు తరలించి రీసైక్లింగ్ మరియు ఎరువుల తయారీకి ఉపయోగిస్తున్నారు. పారిశుద్ధ్య పనుల పురోగతిని అధికారులు 'పీఆర్ వన్' యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా పారిశుద్ధ్య కార్మికులతో పాటు స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







చిన్నకొండెపూడి గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛపదం నిర్వహిస్తున్న సిబ్బంది

## ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ బస్సుల ఆగడాలను అడ్డుకోండి ముక్కు రాధాకృష్ణ గౌడ్



**నెల్లూరు, జూలై 29, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ప్రధాన రహదారి అయిన మినీ బైపాస్ రోడ్డు నందు నిత్యం వేలాది వాహనాలతో ట్రాఫిక్ రద్దీగా ఉంటుందని అలాంటిది సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు వందలాదిగా తమ ఇష్టారాజ్యంగా నడిరోడ్డు పైన నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవడమే కాకుండా అనేక రకాల లగేజీలను బస్సుల మీదకు వేసుకుంటూ నగర ప్రజలకు నరకాన్ని చూపిస్తున్నారని అలాగే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో ఇతర రాష్ట్రాల నుంచి మరియు విదేశీ మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు నెల్లూరుకి దిగుమతి అవుతున్నాయని వీటిపై ఎక్సైజ్ పోలీసు రవాణా శాఖ అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ ట్రావెల్ బస్సులను నగరం వెలుపల ఔట్ కాట్స్ లో స్థలాన్ని కేటాయించి ప్రయాణికులకు బస్సు యాజమాన్యాలకు ఇబ్బందులేకుండా తగు చర్యలు తీసుకోవాలని అలాగే ట్రావెల్స్ బస్సులు అన్ని సరైన ఫిట్నెస్ ఉన్నదా లేదా అన్న విషయాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని శిక్షణ పొందిన డ్రైవర్లను ఇతర వర్కర్లను నియమించుకోవాలని సిబ్బందికి ప్రయాణికులకు సరైన వసతులు కల్పించాలని కోరారు.

అలాగే జిల్లా నుండి ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు నిత్యం ప్రయాణించే అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు తగు సూచనలు ఇవ్వాలని నెల్లూరు జిల్లాలో వందలాదిగా ఉన్న విద్యాసంస్థలకు చెందిన వేలాదిగా ఉన్న బస్సులు వ్యానులు ద్వారా విద్యార్థులను విద్యాసంస్థలకు విద్యార్థుల ఇళ్లకు చేరవేయడం జరుగుతుందని అక్కడ కూడా సరైన శిక్షణ పొందిన డ్రైవర్లు హెల్పర్లు ఇతర సిబ్బంది లేని కారణంగా వాహనాలకు సరైన ప్రమాణాలు పాటించను కారణంగా నిత్యం ప్రమాదాలు జరగడం అనేకమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతా ఉందని ఈ నష్ట నివారణ కోసం సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని వీటికి అడ్డుకట్ట వేయాలని జిల్లా ప్రజలకు సరైన రవాణా సదుక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ ట్రాఫిక్ ను నియంత్రించాలని ఆయన కోరారు లేని పక్షంలో తాము పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు.

పై కార్యక్రమంలో నాయకులు పవన్ తేజ గౌడ్, దయాకర్, కట్టా. సాయి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పులులను కాపాడితేనే ప్రకృతి సమతుల్యత అటవీశాఖ అధికారులు

### శ్రీ సాయి భారతి హైస్కూల్‌లో ఘనంగా ప్రపంచ పులుల దినోత్సవం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 29:**

ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్టలోని శ్రీ సాయి భారతి హైస్కూల్లో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, పులుల ప్రాముఖ్యతపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో మాట్లాడిన అటవీశాఖ అధికారులు, ప్రకృతిలో జీవవైవిధ్యాన్ని కాపాడడంలో పులులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పులులు అడవుల ఆరోగ్యానికి ప్రతీకలని, పులుల సంఖ్య పెరిగితే అడవులు కూడా సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని వివరించారు. అడవులను విచక్షణారహితంగా నరికివేయడం, వేట, పర్యావరణ కాలుష్యం వంటి కారణాల వల్ల పులుల సంఖ్య గతంలో గణనీయంగా తగ్గిందని, వాటి సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని నిర్వహించడం వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని విద్యార్థులకు వివరించారు. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా పులుల సంరక్షణ కోసం తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు.

పులులను సంరక్షించడం అంటే ప్రకృతిని, పర్యావరణాన్ని, భవిష్యత్ తరాలను రక్షించడమేనని పేర్కొన్నారు.

అడవులు భూమికి ఊపిరితిత్తుల వంటివని, అవి వర్షపాతం, స్వచ్ఛమైన గాలి, జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో అవసరమని చెప్పారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అడవులను రక్షించే బాధ్యతను స్వీకరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని, వన్యప్రాణులను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, ఉపాధ్యాయుడు సురేష్ పాల్గొన్నారు. అటవీశాఖ తరఫున డిఆర్ఓ నాగు నాయక్, ఎఫ్ ఎస్ ఓ బ్రహ్మయ్య, ఎఫ్ బీ ఓ లు సరోజ, హేమలత , భార్గవి , మహబూబ్ బాషా , ఏ బీ ఓ సుబ్బరాయుడుతదితరులు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై ఆసక్తి కనబరిచారు.

## ప్రతి ఒక్కరూ భగవంతుడి సేవ చేయాలి

### గురు పౌర్ణమి మహోత్సవాల్లో ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు







**భీమవరం జూలై 29 జనసముద్రం ప్రతినిధి**

మానసిక ఒత్తిడిని దూరంచేసి ప్రశాంతతనిచ్చేది ఆధ్యాత్మిక చింతన అని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా 36వ వార్డు బైపాస్ రోడ్డులోని శ్రీషిరిడి సాయిబాబా రథ మందిరంలో గురు పౌర్ణమి మహోత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ముందుగా బాబావారికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవంతుడి సేవ చేయాలని, తద్వారా మోక్షం లభిస్తుందని, బాబావారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. శ్రీషిరిడి సాయిబాబా రథ మందిర ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్లా రాము మాట్లాడుతూ ఆగస్టు 6న అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు బాబావారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, ఆయా దేవస్థానాల చైర్మన్లు బొండాడ నాగ భూషణం, చింతలపాటి బంగారాజు, దారపురెడ్డి త్రివిక్రమ్, వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, చెరుకువాడ రంగసాయి, యాసా అనిల్, కొప్పినిడి బాబీ, చిరుకూరి రామకృష్ణ చౌదరి, యడ్లపల్లి రాంబాబు, బొంతు శ్రీను, సుంకర దాసు, గంటా శివకుమార్, జి పండు, జి ప్రసాద్, రెడ్డి సత్తిబాబు, కొప్పినిడి శ్రీనివాస్, మహిళ భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా సుంకర పద్దయ్య వీధిలోని సింహాద్రి అప్పన్న దేవాలయంలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి మహోత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 54 మంది మహిళా భక్తులు సాయి వ్రత పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వరుణ జపాలు.. పాల్గొన్న ఈవో దంపతులు.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి, ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షస్తూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో లోక కల్యాణార్థం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు చేపట్టనున్న ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు బుధవారం శ్రీవారి ఉపాలయమైన శ్రీ భ్రమరాంభ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో వరుణ దేవుని అనుగ్రహం కొరకు పండితుల వేదమంత్రోచ్ఛారణల నడుమ గణపతి పూజ,వారుణానువాక జపములు, వరుణ జపాలు వైభవంగా జరిపించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో వి. త్రినాధరావు దంపతులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురిపించాలని వేడుకుంటూ భక్తులు సైతం అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

## 92వ బూత్ లో 3వ రోజు జరిగిన ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం - సంక్షేమ విజయాలను వివరించే కార్యక్రమం







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 29:**
మాచర్ల శాసన సభ్యులుజూలకంటి బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు మాచర్ల పట్టణం లోని 92వ బూత్ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే "ఇంటింటికీ తెలుగుదేశం" ప్రచార కార్యక్రమం ఇంటింటికీ తిరిగి చేయటం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 92వ బూత్ ఇన్‌చార్జ్ తమ్మిశెట్టి ఏడుకొండలు, కొమెర శ్రీను, బత్తుల చిన్నబ్బాయి, బత్తుల కుమార్, దేరంగుల పెద్ద దాసరయ్య, బత్తుల వెంకటేష్, చల్లా వెంకటేశ్వర్లు, కొమెర సాంబ తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డు చెన్నకేశవ కాలనీలో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 29;**
రెండేళ్ల పాలన లో అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలుగు దేశం పార్టీ చేపట్టిన ఇంటింటి ప్రచారం 5వ వార్డు లోని చెన్నకేశవ కాలనీ లో జరిగింది. ఈ సందర్భంగా కాలనీ లోని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే కరపత్రాలు పంపిణీ చేసి, వివరించారు. ఈ ప్రచారం కార్యక్రమం లో 5వ వార్డు అధ్యక్షులు పేరుపోగు దావీదు, వార్డు వైస్ ప్రెసిడెంట్ ఆలేటి వాసు, బూత్ ఇంచార్జ్ నార్ల రాములు, జగన్నాథం, పెద్ద వెంకటేశ్వర్లు, కడియం శారమ్మా మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 29/ జనసముద్రం న్యూస్:**
స్థానిక మండలంలో గురుపౌర్ణమి వేడుకలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సీతానగరం రాజుపాలెం నాలుగు సెంటర్లలోని శ్రీ షిరిడీ సాయి వసతి మందిరంలో కీర్తిశేషులు మద్దూరి త్రిమూర్తులు కుమారుడు నాగార్జున శర్మ ఆధ్వర్యంలో ఉదయం కాకడ హారతి, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. అనంతరం ధూప, శేజ హారతులు, భజన కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. అలాగే వంగలపూడి, చిన్న కొండేపూడి, రఘుదేవపురం, ఇనుగంటి వారి పేట, బొబ్బిలంక గ్రామాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, శ్రీరామనగరం సాయిబాబా ఆలయంలో 1200 మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

## అమరావతి ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో ప్రతిభ చాటిన ఓక్ బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు ఖో ఖో ఆటల పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపిక




**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 29**
అమరావతి ఛాంపియన్షిప్ టోర్నమెంట్ పోటీలలో భాగంగా కారంపూడి బ్రహ్మనాయుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన నియోజకవర్గస్థాయి పోటీల్లో భాగంగా ఓక్ బ్రిడ్జ్ స్కూల్ మాచర్ల పట్టణానికి చెందిన 13వ వార్డ్ విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో పోటీలలో పాల్గొన్నారు . ఖో- ఖో ఆటలో పాల్గొన్న విద్యార్థినిలు తేజస్విని మరియు ప్రవళిక అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి నియోజవర్గ స్థాయి నుండి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిసికల్ డైరెక్టర్ ఫ్రాంక్లిన్ తెలిపారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం , హెడ్ మాస్టర్ వారికి అభినందనలు తెలిపారు. అమరావతి ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లోనే ఇతర క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నారు. 100 మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కౌశల్ ద్వితీయ స్థానం గెలుపొందినట్లు తెలిపారు. చెస్ క్రీడల్లో పాల్గొన్న సిహెచ్ దీప్తి మొదటి స్థానంలో నిలిచినట్లు పిడి తెలిపారు. క్రీడల్లో పాఠశాల విద్యార్థులు వారి అత్యున్నత ప్రతిభను కొనుక్కొని వారిని క్రీడారంగంలో వారి ప్రతిభను చాటి చెప్పే విధంగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఫిసికల్ డైరెక్టర్ ఫ్రాంక్లిన్ కి యాజమాన్యం మరియు హెడ్మాస్టర్ బోధన బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త కృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే మద్దిపాటి భరోసా.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 29**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం, ఐ.ఎస్. జగన్నాధపురం గ్రామపంచాయతీ పరిధి గొల్లగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, బీసీ నేత నల్లుబోయిన కృష్ణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చొరవ చూపారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ నేతృత్వంలోని నాయకులు బాధితుని ఇంట పరామర్శించిన సమయంలో.. ఎమ్మెల్యే స్వయంగా ఫోన్‌లో మాట్లాడి కృష్ణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయ నిధి ద్వారా తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో బాధితుని కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు కంపసాటి నాగసీత, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్తింటి సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వంశీ, నాయకులు బోట్ల సాయి, పోతన సుబ్బారావు , గువ్వల మావుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను ప్రారంభించి అర్హత సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సారథ్యంలో జీలుగుమిల్లి జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా వివిధ ప్రముఖ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,
రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తోందని, మెగా జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు,కూటమి నాయకులు సుంకవల్లి సాయి,గుడ్ల రాంబాబు, బండారు అనిల్, పిన్నమనేని మధు,రూపా సత్యనారాయణ, శేఖముడి సాయి,పద్దం వెంకటకృష్ణ,మేచినేనిసంజయ్, బోరగం వెంకటలక్ష్మి, తోట బాలు,కోలా ధర్మరాజు, సూరిశెట్టి మహేష్, మోహన్,తొమ్మిదేళ్ల దుర్గా ప్రసాద్, కొత్తూరీ రాజేష్, సిరిబత్తుల స్వామి, మందపాటి సూర్య,దేవుడు శ్రీను, మద్దాల రమేష్,గారపాటి శ్రీను, కక్కిరాల మురళి, కక్కిరాలఉపేంద్ర,గద్దేసుబ్రహ్మణ్యంప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, ఉద్యోగార్థులు మరియు పలువురు పాల్గొన్నారు.

## ఈ నెల 31వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ

**- ముసాయిదా ఓటరు జాబితాను ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించాలి**
**- జూలై 31 నుంచి ఆగస్టు 31 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ**
**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష**











**జనసముద్రం న్యూస్,మదనపల్లె, జూలై 29:-**
జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, రాజకీయ పార్టీల సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.
బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.
ఓటరు జాబితా సవరణలో భాగంగా ఇంటింటి సర్వే, కుటుంబ సభ్యుల వివరాల ధృవీకరణ, ప్రజలతో ప్రత్యక్ష సమావేశాలు తదితర అన్ని దశల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన సహకారం అభినందనీయమని తెలిపారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.
జిల్లాలో 24.07.2026 నాటికి 12,32,439 మంది ఓటర్ల వివరాల ధృవీకరణ పూర్తి చేసినట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్‌లో 10,83,736 మంది ఓటర్ల వివరాలను ధృవీకరించి 85.06 శాతం పురోగతి సాధించినట్లు తెలిపారు. ఇంకా మ్యాపింగ్ జరగని 35,458 మంది ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరించినట్లు పేర్కొన్నారు.
అదేవిధంగా మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, గైర్హాజరైన వారు, డూప్లికేట్ నమోదులు తదితర కారణాల ఆధారంగా 1,48,703 (12.07%) మంది ఓటర్ల పేర్లను తొలగింపునకు ప్రతిపాదించినట్లు తెలిపారు.
ప్రతిపాదిత తొలగింపుల వివరాలు
- మరణించిన ఓటర్లు 48,149
- శాశ్వతంగా వలస వెళ్లిన/లభ్యం కాని ఓటర్లు 37,909
- గైర్హాజరు ఓటర్లు 35,397
- డూప్లికేట్ నమోదులు 26,994
- ఇతర కారణాలు 254

ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, మరణాలు, డూప్లికేట్ నమోదులు తదితర అంశాలపై చర్చించి, సమావేశాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
ఈ నెల 31వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 31 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి వాటి పరిష్కార ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.
అర్హత ఉన్న ప్రతి ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలించి, పేరు పొరపాటున తొలగించబడినా లేదా వివరాల్లో లోపాలు ఉన్నా వెంటనే క్లెయిమ్ దాఖలు చేయాలని సూచించారు. అలాగే మరణించిన వారు లేదా అర్హత లేని వారి పేర్లు జాబితాలో కొనసాగుతున్నట్లయితే సంబంధిత అభ్యంతరాలను నమోదు చేయాలని కోరారు.
ముసాయిదా ఓటరు జాబితా పీడీఎఫ్ ప్రతులను రాజకీయ పార్టీలకు అందజేయడంతో పాటు అవసరమైన అన్ని వివరాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.
ఓటర్ల సంఖ్య పెరిగిన ప్రాంతాల్లో 90 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వెల్లడించారు.
ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశు, కెఆర్ఆర్సీ ఎస్‌డీసీ చంద్రశేఖర్ రెడ్డి, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలంలో ముమ్మరంగా ఇంటింటికి తెలుగుదేశం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 29:**
ఒంటిమిట్ట మండలంలో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది.రాచగూడిపల్లి పంచాయతీలోని బూత్ నెంబర్ 42,43,44 లో పర్యటిస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీపీ నల్లగొండ సుబ్బారెడ్డి ఎమ్వి రమణ, కాకి పెంచలయ్య, చెరువు పెంచలయ్య, రమణారెడ్డి 42,43,44 బూత్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది ..
గంగ పేరూరు పంచాయతీలోని ఇబ్రహీంపేట గ్రామం బూత్ నెంబర్ 64 లో శివరాం రెడ్డి పెంచలయ్య ఆధ్వర్యంలో ఇంటింటి కి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం చేశారు..
నల్గొండ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపాను..
అమరావతి రాజధాని, పోలవరం పనులు పూర్తి కావొస్తున్నాయని తెలిపాను..
ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా అర్హులందరికీ సంక్షేమ పథకాలఅమలుఅందజేయాలన్నదే సీఎంచంద్రబాబు లక్ష్మని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్లు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, తల్లికి వందనం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా ..ఇలా ఎన్నో పథకాలను కేవలం రెండేళ్ల కాలంలోనే అమలు చేశామని తెలిపాను..
త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ,చేనేతలకు ఉచిత విద్యుత్ ఇప్పటికే అందిస్తున్నామని, వచ్చే నెల ఏడో తేదీ నుంచి నేతన్న సేవలో పథకం పేరుతో ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపాను.
ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎంపీపీ నల్లగొండ సుబ్బారెడ్డి ఎమ్వి రమణ కాకి పెంచలయ్య చెరువు పెంచలయ్య రమణారెడ్డి, శివరాం రెడ్డి,పెంచలయ్య ,ప్రసాద్ గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచు ముసుగులో అరకు ఘాట్ రోడ్డు...

# ప్రకృతి ప్రేమికులను మైమరపిస్తున్న అందాలు

**అనంతగిరి జనసముద్రం న్యూస్, జూలై 30:**

వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి అరకు ఘాట్ రోడ్డు ప్రకృతి అందాలతో కొత్త రూపు సంతరించుకుంది. పచ్చని కొండలు, లోయలు, మేఘాల మధ్యసాగుతున్న ప్రయాణం పర్యాటకులకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని అందిస్తోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్డు పక్కన కొండలను ముద్దాడుతూ జారిపోతున్న తెల్లని మంచు ప్రయాణికులను మంత్రముగ్ధులను చేస్తోంది.

ఘాట్ రోడ్డులో ప్రతి మలుపు ప్రకృతి తన చేతులతో తీర్చిదిద్దిన అద్భుత చిత్రంలా కనిపిస్తోంది. ఒకవైపు పచ్చని అడవులు, మరోవైపు లోతైన లోయలు, వాటి మధ్య నెమ్మదిగా కదులుతున్న మేఘాలు ఈ ప్రాంతాన్ని స్వర్గధామంలా మార్చేశాయి.

వాహనంలో ప్రయాణిస్తున్న వారికి తాము మేఘాల మధ్య ప్రయాణిస్తున్నామనే అనుభూతి కలుగుతోంది. ఈ అందాలను చూస్తుంటే తెలుగు సినీ గీతం "మేఘమా... మరువకే" పాట సహజంగానే గుర్తుకు వస్తోందని పలువురు పర్యాటకులు చెబుతున్నారు.



ప్రకృతి ఒడిలో ప్రతి మలుపు ఒక అందమైన సినిమా సన్నివేశంలా కనిపిస్తుండటంతో ఫోటోగ్రఫీ ప్రియులు,యువతసెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ ఆమధురక్షణాలనుతమజ్ఞాపకాలలోపదిలపరుచుకుంటున్నారు.

అరకు లోయ కేవలం ఒక పర్యాటక ప్రాంతం మాత్రమే కాదు, ప్రకృతి తన అపురూపమైన కళాఖండాన్ని ఆవిష్కరించిన అందాల నిలయమని సందర్శకులు అభిప్రాయపడుతున్నారు.

వర్షాకాలంలో కురిసే జల్లులు, చల్లని గాలులు, మంచు దుప్పటి కప్పుకున్న కొండలు, పచ్చని చెట్లు కలిసి అరకు అందాలను మరింత రెట్టింపు చేస్తున్నాయి.

స్థానికులు కూడా పర్యాటకులను ఆహ్వానిస్తూ అరకు సహజసిద్ధమైన అందాలను ఆస్వాదించాలని కోరుతున్నారు. అదే సమయంలో ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా పరిశుభ్రతను కాపాడితేనే ఈ అందాలు భావితరాలకు కూడా అందుబాటులో ఉంటాయని సూచిస్తున్నారు.

ప్రస్తుతం అరకు ఘాట్ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ "అబ్బా... అరకు రోడ్డు ఎంత అందంగా ఉందో!" అని మురిసిపోతున్నారు. కొండలను ముద్దాడుతూ జారిపోతున్న మంచు, మేఘాల మధ్య సాగే ప్రయాణం, ప్రకృతి ఒడిలో ప్రతి మలుపు ఒక అద్భుత దృశ్యంగా మారి పర్యాటకులను మళ్లీ మళ్లీ అరకు వైపు ఆకర్షిస్తోంది.

# జూలై 31లోపు ఫసల్ బీమాలో నమోదు చేసుకోండి

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్ సూచన

**అర్ధవీడు, జూలై 29 (జన సముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలంలోని పెద్ద కందుకూరు, దొనకొండ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. సాగునీరు, విత్తనాలు, ఎరువుల లభ్యత, ప్రభుత్వ పథకాల అమలుపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నందున కంది, సజ్జ, మినుము, నువ్వులు, ప్రత్తి, మిరప పంటలు సాగు చేసిన రైతులు జూలై 31లోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకు ఆగస్టు 15 వరకు అవకాశం




ఉందన్నారు.

బెట్టకు గురవుతున్న పంటలకు 2 శాతం యూరియా ద్రావణాన్ని ఆకులపై పిచికారీ చేస్తే కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు.

అనంతరం పత్తి పొలాలను పరిశీలించిన



అధికారులు పంట ఎదుగుదల, తెగుళ్ల నివారణ, ఎరువుల సమతుల వినియోగం, సస్యరక్షణ చర్యలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రసంగి, రంగనాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 29**

విజయపురిసౌత్: గురు పౌర్ణమి వేడుకలను స్థానిక శ్రీ సాయి ప్రేమ మందిరం లో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ పూజారి సతీష్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5:15 గంటలకు కాకడ హారతి,6 గం.లకు శ్రీ షిరిడి సాయిబాబా వారికి మంగళ స్నానం,ఉదయం 10 గంటలకు స్వామి వారిని పల్లకిలో గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. భజన మండలి సభ్యులచే ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు ఏకాహం నిర్వహించారు.మధ్యాహ్నం 1500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఏపీ జెన్కో శ్రీశైలం కాంప్లెక్స్ సీ ఈ జి.తిరుమల ప్రసాద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్రశాల టెయిల్పాండ్ ఎస్ ఈ కె.వెంకట రమణ,రిటైర్డ్ తహసీల్దార్ నరసింహారావు,నిమ్మగడ్డ వెంకటేశ్వరావు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దారుణం.. యువకుడిని స్తంభానికి కట్టేసి కొట్టిన జనం.. పోలీసుల ఎంట్రీతో..!






**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 29 జూలై :-**

అన్నమయ్యజిల్లా మదనపల్లిలో దొంగతనం చేశాడని అనుమానంతో ఓ యువకుడిని స్తంభానికికట్టేసిసామూహికంగా కొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపింది. మదనపల్లి సంత గేటు సమీపంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. ఇందుకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.సంత గేటు వద్ద ఉన్న ఎస్‌కేఎం ట్రేడర్స్‌కు చెందిన ఉల్లి వ్యాపారి దుకాణంలో రూ.20 వేల నగదు చోరీ జరిగినట్లు యజమాని గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి మదనపల్లి మండలం వేంపల్లికి చెందిన నాగేంద్ర అనే యువకుడిపై అనుమానం వ్యక్తం చేసిన దుకాణ యజమాని, సిబ్బంది అతడిని పట్టుకుని సమీపంలోని స్తంభానికి కట్టేశారు. అనంతరం పలువురు కలిసి నాగేంద్రపై దాడి చేసి తీవ్రంగా కొట్టినట్లు సమాచారం.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు యువకుడిని వారి చెర నుంచి విడిపించి మదనపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అతడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగతనం జరిగిందా? నాగేంద్రకు నిజంగా ఈ ఘటనతో సంబంధం ఉందా? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వ్యక్తిని స్తంభానికి కట్టేసి దాడి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని పోలీసులు తెలిపారు.

# విజయపురి సౌత్ ఎయిర్ పోర్టులో బేసిక్ సదుపాయాల కోసం సంయుక్త సెఎనట్ ఇన్స్పెక్షన్



**జన సముద్రం న్యూస్ , పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 29**

జిల్లా కలెక్టర్, పల్నాడు వారి ఆదేశాల ప్రకారం జిల్లా రెవిన్యూ, ఇరిగేషన్ మరియు ఎలక్ట్రికల్ విభాగాల అధికారులందరూ కలిసి విజయపురి సౌత్ ఎయిర్‌పోర్టు పరిధిలో బేసిక్ సదుపాయాల ఏర్పాటు నిర్వహణకు సంయుక్తసైట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఇన్స్పెక్షన్‌లో రెవిన్యూ డిపార్టుమెంట్ స్థల వినియోగ, భూసరిహద్రతలు మరియు అవసరమైన అనుమతుల విషయాలను పరిశీలించింది. ఇరిగేషన్ డిపార్టుమెంట్ సంగతి గా రహదారుల అభివృద్ధి, డ్రెనేజ్ ఏర్పాట్లు మరియు వాటర్ సప్లైకి సంబంధించిన ప్రాథమిక పనుల ఐచ్చిక మార్గదర్శకాలను పరిశీలించింది. ఆర్డబ్ల్యూఎస్ బృందం వాటర్ సరఫరా మోడ్యుల్స్, పంప్ సెట్స్ మరియు ట్యాంక్‌లు అమరిక గురించి వివరణ ఇచ్చినట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం ఖర్చు అంచనాపత్రం (ఎస్టిమేషన్) త్వరితగతిన సిద్ధం చేయాలని చర్యల వివరాలు రికార్డ్ చేశారు.

ఇన్స్పెక్షన్ సందర్భంగా అన్ని విభాగాల అధికారులు తమవిభాగాలకు సంబంధించిన తక్షణ అవసరాలు, సమయసరిగా పూర్తి చేయవలసిన పనుల ప్రాధాన్యక్రమం మరియు అనుకోని ఆటంకాల నివారణ కోసం సమన్వయానికి సిద్ధంగా ఉన్నట్టు గుర్తించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల మేరకు తదుపరి రోజుల్లో విశ్లేషణాత్మక నివేదికలు తయారుచేసి, ఖర్చుల అంచనాలు మరియు పనుల షెడ్యూల్ ను సమర్పించవలెనని అధికారులకు సూచించారు.

ఈ సంయుక్త ఇన్స్పెక్షన్ ద్వారా ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు సమయానికి, సమగ్రంగా అందుబాటులోకి రావాలి లక్ష్యంగా చర్యలు వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా గురు పౌర్ణమి గురు పూజోత్సవంలు



**దొనకొండ జులై 29 జన సముద్రం :**

మండల కేంద్రంలో నీ విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ ఆనంద ఆశ్రమంలో వేచి యుండున శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పాదుకులకు శ్రీ అచలానంద స్వామి వారి కి పంచామృత అభిషేకాలు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు తదనంతరం ఆశ్రమాధిపతి శ్రీ భైరవానంద స్వామి కి గురుపూజ మహోత్సవం నిర్వహించారు కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మార్కాపురం జిల్లా కార్యదర్శి శేషగిరిరావు ఉపాధ్యక్షులు గద్దె కోటేశ్వరమ్మ ఉపాధ్యక్షులు నర్ల వెంకటరెడ్డి రాములమ్మ తదితరులు భక్తులు గురు బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొంనారు వచ్చిన భక్తులందరికీ ఆశ్రమ ప్రధాన అర్చకులు మణిబాబు శర్మ తీర్థ ప్రసాదాలు దాతల సహకారంతో ఉన్న ప్రసాదం వివరణ చేశారు

# 3 ఎక్స్ లెన్సి సెంటర్లు పెంపు, ఎస్సీ విద్యార్థులకు పది శాతం మెస్ చార్జీలు పెంచటం హర్షణీయం : సాతులూరి



సాతులూరి కుమార్,
ఏపీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 29;**

సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీ లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ విద్యార్థులకు 3 ఎక్స్ లెన్సి సెంటర్లు, 10శాతం మెస్ ఛార్జీలు పెంచటం శుభ పరిణామం అని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. ఈ నిర్ణయంతో యావత్ ఎస్సీ విద్యార్థులు, వారి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. వీటిలో కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా నాణ్యమైన విద్యను, నైపుణ్యం కలిగిన టీచర్స్ చేత బోధనను అందించడం తోపాటు, మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని అందిస్తారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచే విశాఖ జిల్లా మధురవాడలో, గుంటూరు జిల్లా తాడికొండలో, తిరుపతి జిల్లా కోటాలో ప్రారంభిస్తారని, వీటిలో ఇంటర్ తోపాటు ఐఐటీ, జేఈఈ, నీట్ కి ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. ప్రవేశాల్లో బాలికలకు 50 శాతం ప్రవేశం కల్పిస్తారని, వారికి వేరువేరుగా తరగతులు నిర్వహిస్తారని కుమార్ తెలిపారు. ముఖ్యంగా అంబేద్కర్ గురుకులాల్లో, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో 10శాతం మెస్ చార్జీలు పెంచి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప మనసు చాటుకున్నారని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతి ఇంటికి మంచి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..! -టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి





**జనసముద్రంన్యూస్, మాచర్ల మండలం, జూలై 29;**

ప్రతి ఇంటికి మంచి చేయడమే ధ్యేయంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సాగిస్తూ ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతలతండా, చెంచుకాలనీ, కంభంపాడు గ్రామాల్లో ఇంటింటికీ తెలుగుదేశం.., ప్రతి ఇంటికీ జూలకంటి ప్రచార కార్యక్రమాన్ని గౌతమ్ రెడ్డి చేపట్టారు. గ్రామాల్లో పర్యటించేందుకు విచ్చేసిన గౌతమ్ కు ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు సాదరంగా ఆహ్వానించాయి. అనంతరం ప్రతి ఇంటికీ తిరిగి రాష్ట్రం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని, చేపడుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు.స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.., ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాచర్ల మండలంలో దశాబ్దాలుగా మరుగున పడిన అభివృద్ధి నేడు ఎమ్మెల్యే జూలకంటి హయంలో పరుగులు పెడుతోందని చెప్పారు. మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్,రమావత్ రాజ్ కుమార్,స్వామినాయక్,హరి,బావోసింగ్,బాబూరావు, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల అబివృద్దే ప్రభుత్వ ద్వేయం: జూలకంటి గౌతమ్ రెడ్డి





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 29**

విజయపురిసౌత్: గిరిజన తండాల అబివృద్దే కూటమి ప్రభుత్వ ద్వేయమని టీడీపీ యువ నేత జూలకంటి గౌతమ్ రెడ్డి అన్నారు.

బుధవారం మాచర్ల మండలం చింతలతండాలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల లో రాష్ట్రంలో జరిగినఅభివృద్ధి-సంక్షేమాన్నిగ్రామస్తులకు వివరించారు. ఎమ్యెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో చింతల తండాలో రూ.45 లక్షలతో సీసీ రోడ్డులను నిర్మించినట్లు తెలిపారు.గ్రామంలో వీధిలైట్లతో పాటు బోర్లు,తాగునీటి పైపు లైన్ లు వేసి నీటి ఎద్దడి తీర్చినట్లు పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్,రమావత్ రాజ్ కుమార్, స్వామినాయక్,హరి,బావోసింగ్,బాబూరావు, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి మార్గంలో కూటమి ప్రభుత్వం..! దుర్గి,ఓబులేసునిపల్లెలో ఇంటింటికీ తెలుగుదేశం..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 29**

రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రగతి మార్గంలో దూసుకెళ్లిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునురుద్ఘాటించారు. బుధవారం మండల కేంద్రం, ఓబులేసునిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే జూలకంటి ఇంటింటికీ తెలుగుదేశం, ప్రతి ఇంటికీ జూలకంటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా మండల కేంద్రంలో ప్రారంభించిన ప్రచార కార్యక్రమంలో ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు జూలకంటికి ఘనంగా స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నడుమ పాత శివాలయం సెంటర్, బ్రాహ్మణ వీధి, పోతురాజుగడ్డ, యాదవ బజారు నందు ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం, నియోజకవర్గం,మండలం పరిధిలో సాధించిన ప్రగతిని, అందించిన సంక్షేమాన్ని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఓబులేసుని పల్లెలో బీసీ, ఎస్టీ కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దుర్గి మండలం పరిధిలో దాదాపు వందల కోట్లతో అభివృద్ధి, సంక్షేమాలకు నిధులు కేటాయించామని చెప్పారు. రెండేళ్లలో దుర్గి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.7 కోట్ల 25 లక్షల,58 వేలను అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చుపెట్టామని చెప్పారు. అలానే ఓబులేసునిపల్లె గ్రామంలో రూ.16 కోట్ల 31 లక్షలు ఖర్చు చేశామని వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అన్నీ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సాయి శంకర్, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు జానికిరామయ్య, పార్టీ నాయకులు లింగా రమేష్, చిరుమావిళ్ల క్రిష్టయ్య, మాగులూరి నారారాయణ, మారుగుండ్ల వేణుగోపాల్, పసుమర్తి బుజ్జి, సింగు నాగేశ్వరావు, యాగంటి నరేష్, ఉన్నం మహేష్ ఎల్లబోయిన గోపాల్, తోట వీరయ్య, ఎల్లబోయిన రాంబాబు, రుద్రాల రవి, వెలిదండి శ్రీను, దిగుమర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram